# గుంటూరు వార్త

## తెనాలి నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు

### మంత్రి నాదెండ్ల మనోహర్

**-10 రహదారుల అభివృద్ధికి రూ.25.70 కోట్ల కేటాయింపు**

**-రూ.3.30 కోట్లతో నిర్మించే గుంటూరు-హనుమాన్‌పాలెం రోడ్డుకు శంకుస్థాపన**

కొల్లిపర, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:తెనాలి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఆహార,పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.సోమవారం కేటాయించడం జరిగిందన్నారు.తెనాలి ఆటోనగర్- నందివెలుగు,ఐతానగర్-నేలపాడు, బుర్రిపాలెం-చివలూరు, పినపాడు-అంగల కుదురు-దండమూడి,కొల్లిపర మండలంలోని అత్తోట,ఈమని,నేలపాడు ,సిరిపురం, చివలూరు,



కొల్లిపర మండలంలోని అత్తోట గ్రామ పరిధిలో రూ.3 కోట్ల 30 లక్షల నిధులతో నిర్మించనున్న గుంటూరు-హనుమాన్‌పాలెం రహదారి అభివృద్ధి పనులకు మంత్రి మనోహర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో 10 రహదారి అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరైనట్లు చెప్పారు.3 4.27 కి.మీ దూరం రహదారుల అభివృద్ధి కోసం రూ.25.70 కోట్ల నిధులు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.తెనాలి మండలంలో 11.20 కి.మీ దూరానికి సంబంధించిన 4 రహదారుల నిర్మాణానికి రూ.7.70 కోట్లు,కొల్లిపర మండలంలోని 23.07 కి.మీ దూరానికి సంబంధించిన 6 రహదారుల నిర్మాణానికి రూ.18 కోట్లు నిధులు గుదిబండివారిపాలెం ప్రాంతాలలో కీలక రహదారి అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి మనోహర్ వివరించారు.ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు లభించి రైతులు,విద్యార్థులు,ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా పనులు చేపట్టి శరవేగంగా పూర్తిచేయించాలని అధికారులను మంత్రి మనోహర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు యర్రు వెంకయ్యనాయుడు,నాయకులు అడపా నారాయణరెడ్డి, దివ్వెల ఏడుకొండలు,దాసరి నరసయ్య,మండల తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ,మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి,ఎంపిపి భీమవరపు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర లాంగ్వేజ్ పేపర్ 1 పరీక్ష సోమవారం గుంటూరు జిల్లాలోని 87 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు తొలి రోజు పరీక్ష కావడంతో విద్యార్థులు ఉదయం 8 గంటలకే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవటం వలన ఎక్కడా కూడా





మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. జనరల్ కోర్సులకు సంబంధించి 34,792 మంది హాజరు కావాల్సి ఉండగా 34,018 మంది హాజరయ్యారు. 774 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1226 మంది హాజరు కావాల్సి ఉండగా 1093 మంది హాజరయ్యారు. 133 మంది గైరు హాజరయ్యారు. ఆకస్మిక తనిఖీ బృందాలు వివిధ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి. గుంటూరు ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్, జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ జి. సునీత తెనాలిలోని వి. జె. జూనియర్ కళాశాల లేటుగా పరీక్షా కేంద్రాల కు చేరుకున్న దాఖలాలు లేవు. మొత్తం మూడు సెట్ల పరీక్ష పత్రాల్లో సోమవారం పరీక్షకు సెట్ 1 ఎంపిక చేశారు. పలు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పరీక్షలు రాసి వచ్చేంతవరకు తల్లిదండ్రులు ఆయా కేంద్రాల వద్ద పడి కాపులు కాసి, పరీక్ష ముగించుకొని వచ్చిన వారి పిల్లలను ఆప్యాయతగా పలకరిస్తూ ఎలా రాశావు, ఎన్ని మార్కులు వస్తాయి, బాగా రాసావా అను కోవడం కనిపించింది. పరీక్ష కేంద్రాల వద్ద నిర్వాహకులు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి లోపలికి పంపించారు. మంగళవారం ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు పేపర్ 2 పరీక్ష జరగనున్నది .

### ఫిర్యాదులను కేటగిరీల వారీగా విభజించి

## తక్షణమే పరిష్కరించాలి

**-నగర మేయర్ రవీంద్ర.. నగర కమిషనర్ అశోక్**

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్‌ఎస్ కు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కేటగిరీల వారీగా అవుతాయని నమ్మకం ఉంటుందని, ఆ నమ్మకాన్ని నిజం చేసేలా సమస్యల పరిష్కారం తక్షణమే చేపట్టాలని సూచించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కార్పొరేషన్ లోన్ అన్ని విభాగాలకు




విభజించి తక్షణమే పరిష్కరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ కే మయూర్ అశోకులు కార్పొరేషన్ విభాగాల అధిపతులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కార్పొరేషన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తే త్వరగా పరిష్కారం సంబంధించి కార్పొరేషన్ లోని అన్ని విభాగాలకు సంబంధించి కార్పొరేషన్ లోన్ అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 56 ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, సాంబశివరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ ఈ వెంకటేశ్వరరావు,, లక్ష్మీనారాయణ, మేనేజర్ బాలాజీ భాష తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహుని ద్వజారోహణం

**మంగళగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 8 గంటలకు శ్రీ స్వామివారి ధ్వజారోహణ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈఉత్సవానికి కైంకర్యపరులుగా మంగళగిరి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ వారు వ్యవహరించారు. ఉత్సవ విశిష్టత ను ఆలయ అర్చక స్వాములు వివరించారు. మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రధానమైన ఘట్టం ధ్వజారోహణం. అంకురార్పణాధి కార్యక్రమములు నిర్వహించి ఈ స్వామివారి కళ్యాణమునకు భక్తజనులను, దేవతలను ఆహ్వానించటకై భక్తాగ్రేశ్వరుడైన గరుత్మంతుని ధ్వజముపై ప్రతిష్టిస్తారు. శ్రీ స్వామివారి సేవలకు, భక్తజన సేవకులకు కావలసిన అన్ని సౌకర్యములు కలుగజే యుటకై



దేవతలందరినీ వారి వారి విధులలో నియమిస్తారు. అష్ట నాగాధిపతి యైన గరుత్మంతునికి నివేదన చేసిన ప్రసాదములను గరుడ ముద్దులు అని పేరుతో సంతానము లేని దంపతులకు ప్రసాదంగా స్వీకరించిన, సంతానవంతులు కాగలరని ప్రతీతి. ఈ ఉత్సవమును దర్శించిన అందరి యోగక్షేమాలను శ్రీ స్వామి వారు స్వయంగా వహించగలరు. ఈ ఉత్సవ ఏర్పాట్లను సహాయ కమిషనర్, కారనిర్వాహణ కారనిర్వాహణ అధికారి సునీల్ పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

## 215 ఫిర్యాదులు

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు



తమ ఫిర్యాదులు, సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే అవకాశం కల్పించబడింది. హాజరైన ప్రజల సమస్యలను అధికారులు శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, చట్టపరమైన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను దిశానిర్దేశం చేశారు.ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, ఫిర్యాదుదారు మళ్లీ పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా చూడాలని సూచించారు. బాధితులతో సానుభూతి, బాధ్యతా యుతంగా వ్యవహరించి ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందించాల్సిందిగా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రతి ఫిర్యాదుదారునికి తన ఫిర్యాదు పురోగతి గురించి నిరంతరం సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ వేదికలో కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, రుణ-ఆర్థిక సమస్యలు, మోసపూరిత కేసులు, సామాజిక అసౌకర్యాలు, వ్యక్తిగత వివాదాలు తదితర అంశాలకు సంబంధం చిన ఫిర్యాదులు స్వీకరించ బడినవి. వాటిపై తక్షణ విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఆదేశాలు ఇవ్వబడినవి.ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాస్, సీసీఎస్ డిఎస్పీ మధుసూదన్ రావు,పీజీఆర్ఎస్ సీఐ బిలాలుద్దీన్, ఇతర సీఐలు,ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు

## నగరంలో వీధి కుక్కలకు ఏబిసి

**-యాంటీ ర్యాబిస్ వాక్సినేషన్ సెంటర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..**

**-వీధి కుక్కల సంతతి నియంత్రణకు ఏరివేతలో రంగంలోకి దిగిన సిబ్బంది..**

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాలలో వీధి కుక్కల కోసం యాంటీ బర్త్ కంట్రోల్ (ఏబిసి), యాంటీ ర్యాబిస్ వాక్సినేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాలు జారీ చేశారు. ఆయా నిర్మాణాలకు సంబంధించిన ఏజెన్సీ లతోపాటు టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులతో కలిసి సోమవారం ఆయా సెంటర్ల నిర్మాణ జరగనున్న ప్రాంతాలను పరిశీలించారు. ఏబీసీ



సెంటర్ పనులను నిర్దేశిత మార్గదర్శకాలతో ఏకవంతంగా చేపట్టాలన్నారు. ఆయా సెంటర్లలో ఏబీసీ అనంతరం కుక్కలకు ఫీడింగ్ పాయింట్లు, నీరు, వైద్యులు, సిబ్బందికి విశ్రాంతి గదులు వేరువేరుగా నిర్మాణం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నగరంలో వీధి కుక్కల సమస్య పై ఫిర్యాదుల అందిన వెంటనే వెటర్నరీ అసిస్టెంట్ వైద్యులు ఆ ప్రాంతాలను పరిశీలించాలన్నారు. ఎస్‌ఎస్ ల వారీగా వీధి కుక్కలకు ఫీడింగ్ జోన్ల కోసం స్థలాల వివరాలు తీసుకోవాలని, వాటి మేరకు తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పొన్నూరు రోడ్లో జీఎంసీ స్థలాలపై సర్వే చేసి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. శుద్ధపల్లి డొంకలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ప్లాంట్ ను పరిశీలించి ఆ ప్లాంట్ పూర్తి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రీట్మెంట్ ప్లాంట్లకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని, డ్రైన్ సైడ్ వాల్స్ నిర్మాణం చేసేలా చూడాలని ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డిసిపి సూరజ్ కుమార్, ఎం హెచ్ ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈ ఈలు సుందర్ రామిరెడ్డి, విష్ణు, వి ఏ ఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, డి ఈ లు శ్రీనివాస్, సతీష్ కుమార్, ఎస్ఎస్ అయూబ్ ఖాన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వీధి కుక్కల ఏరివేతలో రంగంలోకి దిగిన సిబ్బంది..**



నగరంలో వీధి కుక్కల ఏరివేతకు నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశాల మేరకు రంగంలోకి సిబ్బంది దిగారు. గుంటూరు నగరంలో వీధి కుక్కలకు యాంటీ ర్యాబిస్ వాక్సినేషన్ డ్రైవ్ చేపట్టామని ఏబీసీ సెంటర్ అందుబాటులోకి వచ్చేలోపు వీలైనన్ని వీధి కుక్కలకు వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరిగిందని కమిషనర్ వెల్లడించారు. ఈ మేరకు ఎంహెచ్‌ఓ లక్ష్మీనారాయణ, జీఎంసి వెటర్నరీ సర్జన్ డాక్టర్ నాగేశ్వరరావుల నేతృత్వంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి 18 వీధి కుక్కలను పట్టుకొని ఏ ఆర్ వి చేయడం జరిగిందని వివరించారు. నగరంలోని వీధి కుక్కల సమస్య వల్ల ఎవరైనా ఇబ్బందులు పడుతుంటే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కాల్ సెంటర్ నెంబర్ 08632345103 కి ఫిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు.

## బిపిఇడి 3వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ఏఎన్‌యు పరిధిలో బిపిఇడి కోర్సు 2/2 3వ సెమిస్టర్‌కు గతేడాది డిసెంబరులో జరిగిన పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు సోమవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు 302మంది హాజరుకాగా వారిలో 294మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ ఈనెల 27వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1860చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నైపుణ్యాలపెంపుతో ఉపాధి అవకాశాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** నేటి పోటీ ప్రపంచంలో అకడమిక్ స్కిల్స్‌తో పాటు సాఫ్ట్‌స్కిల్స్, ఎనలిటికల్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ స్కిల్స్‌ని పెంపొందించుకుంటేనే రాణిస్తారని ఔటి క్లౌడ్ అండ్ ఆపరేషన్స్, పై డేటా సెంటర్స్ ప్రవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ కెవిఎస్.ప్రకాశరావు అన్నారు. ఏఎన్‌యు లోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు వన్‌వీక్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ అండ్ కెరీర్ రెడీనెస్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎండి తౌసీఫ్ అహ్మద్ అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ప్రకాశరావు డేటా సెంటర్స్ వినియోగం, అందుకు వినియోగించే టెక్నాలజీస్ రాన్ను



రోజుల్లో నేర్చుకోవల్సిన స్కిల్స్, ఉద్యోగ అవకాశాలను వివరించారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న యూఎస్ఏలోని జార్జ్ మీసం యూనివర్సిటీ కాంపిటేటివ్ న్యూరోసైన్సెస్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ ఏఐ ఇన్‌లైఫ్‌సైన్స్, కాంపిటీషనల్ న్యూరో సైన్సెస్, డేటా సైన్స్, అండ్ డేటా ఎనలిటిక్స్ ఇన్ ఫార్మా రంగాల్లో అప్లికేషన్‌లను వివరించారు. ఈ సదస్సులో వీసి ఆచార్య కె.గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు విద్యార్థులకు నైపుణ్యాలు పెంచుకునే అంశాలను వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చంద్రమౌళి, కోకన్వీనర్ డాక్టర్ పి.ధనలక్ష్మీ, ట్రెజరర్ డా. సిహెచ్.పుణ్యశేఖర్, పలు విభాగా కోఆర్డినేటర్‌లు సతీష్‌కుమార్, అఖిలాజాన్, పూర్ణచంద్రశేఖర్, ఉమామహేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

### ఇద్దరు యువకుల ప్రాణాలను బలితీసుకున్న

## సరదా ఈత

**బాపట్ల, ఫిబ్రవరి 23: ప్రభాతవార్త:** సరదాగా ఈత కొడదామని వెళ్లిన ఆ యువకులను కాలవ రూపంలో మృత్యువు కబళించింది. స్నేహితులతో కలిసి వెళ్లిన ఇద్దరు యువకులు నీటి ప్రవాహంలో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన బాపట్ల మండలంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.

**అసలేం జరిగిందంటే..**

పోలీసుల కథనం ప్రకారం.. బాపట్ల మండలం ముత్యపుర కాలనీ (కనకాద్రి నగర్)కు చెందిన వేటగిరి చందు (25), పిట్టలవానిపాలెం మండలం పోతనకట్టవారిపాలెం గ్రామానికి చెందిన పీట లీలా వంశీకృష్ణ (20) స్నేహితులు. సోమవారం సాయంత్రం మరో స్నేహితుడితో కలిసి అప్పికట్ల రహదారిలోని యారాకాలవ (నాగరాజు కాలవ) వద్దకు ఈత కోసం వెళ్లారు. కాలవలోకి దిగిన కొద్దిసేపటికే నీటి ఉధృతికి చందు, వంశీకృష్ణ ఇద్దరూ గల్లంతయ్యారు.

**రంగంలోకి యంత్రాంగం**

యువకులు గల్లంతైన సమాచారం అందగానే బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక మత్స్యకారులు, ఫైర్ సిబ్బంది





సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. బాపట్ల తహసీల్దార్ సలీమా కూడా ఘటన స్థలాన్ని పరిశీలించి, ఉన్నతాధికారులకు వివరాలను నివేదించారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు కూడా సమాచారం అందించి నట్లు ఆమె తెలిపారు.

**విషాదంలో కుటుంబాలు**

చేతికి అందొచ్చిన కొడుకులు విగతజీవులుగా మారడంతో మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుంటూరు పశ్చిమలో బీసీ భవన నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలి

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** అమరావతి, వెలగపూడి అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో"బీసీ సంక్షేమం" పై జరిగిన చర్చలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బీసీలు అధికంగా ఉన్న నేపథ్యంలో, గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన బీసీ భవన నిర్మాణాన్ని ఈ బడ్జెట్‌లోనే వేగవంతంగా ప్రారంభించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.ఏ దేశ ప్రగతైనా ఆ దేశంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్న గళ్ళా మాధవి, బీసీ సంక్షేమానికి కేటాయించిన రూ.51,021 కోట్ల నిధులు కేవలం సంఖ్యలు కాదని, అవి బీసీల ఆత్మగౌరవ పత్రంగా భావించవచ్చని అన్నారు. 2025-26 సంవత్సర కేటాయింపుతో పోలిస్తే ఈసారి భారీ పెరుగుదల చూపడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.బీసీల ఆర్థిక, సామాజిక పురోగతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ఆదరణ 3.0 కింద రూ.1000 కోట్లు, ఉచిత విద్యుత్ కోసం రూ.600 కోట్లు, బీసీ వసతి గృహాల పురోగతికి దాదాపు రూ.300 కోట్లు, ఎన్టీఆర్ విదేశీ విద్యాధరణ పథకం కింద రూ.3838 కోట్ల కేటాయింపులు చేయడం అభినందనీయమని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల అభివృద్ధిని ఎప్పటికీ ప్రాధాన్యంగా తీసుకున్నారని, తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక అన్న విశ్వాసంతో ఎన్నో పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. బీసీ భవనాలు కేవలం నిర్మాణాలు కాదని, అవి ఆయా వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక వికాసానికి ప్రతీకలని తెలిపారు .బీసీ భవనం ద్వారా సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పోటీ పరీక్షల కోసం శిక్షణ కేంద్రాలు, గ్రంథాలయాలు, మహిళల ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చని వివరించారు. కులవృత్తుల ఆధునీకరణకు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి, సమిష్టి నిర్ణయాల కోసం ఒక ఉమ్మడి వేదికగా బీసీ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే బీసీలపై జరుగుతున్న దాడులు, వివక్షలను అరికట్టేందుకు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశవ్యాప్తంగా జాతీయ బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.కొన్ని మండలాల్లో బీసీ వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు లేని పరిస్థితిని ప్రస్తావిస్తూ శ్యావల్యపురం, బొల్లాపల్లి మండలాల్లో బీసీలు అధికంగా ఉన్నందున అక్కడ ఒక గురుకుల పాఠశాల, బీసీ సంక్షేమ బాలికల పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు.

## ఏఎన్‌యు వద్ద ఏబివిపి ఆందోళన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ఏఎన్‌యు వద్ద ఏబివిపి విద్యార్థి సంఘం సోమవారం ఆందోళన కార్యక్రమం చేపట్టింది. ఆంధ్రా యూనివర్సిటీలో ఏబివిపి, ఆర్‌ఎస్‌ఎస్ సంఘాలపై దాడిని ఖండిస్తూ పలు విద్యార్థి సంఘాల దిష్టి బొమ్మలను దగ్ధంచేసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యురాలు వేదశ్రీ మాట్లాడుతూ ఏబివిపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు కులమతాలకు అతీతంగా ఉన్నాయని వాటిపై దాడి సరికాదన్నారు. దేశభక్తికి తాము మారుపేరుగా పేర్కొన్నారు. వర్సిటీ అధ్యక్షులు హేమంత్ రామ్ మాట్లాడుతూ ఆంధ్రా



యూనివర్సిటీలో 17ఏళ్ళుగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇప్పుడు అడ్డుకోవడం బాధాకరమన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, ఏబివిపిపై దాడి చేసిన విద్యార్థి సంఘాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫీజు రీఎంబర్స్‌మెంట్ పై ఆందోళనలు: ఏఐఎస్ఎఫ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ కొంతమందికి మాత్రమే అందిందని చాలా మందికి అందలేదని ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాల ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం కన్వీనర్‌గా ఎన్నికైన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి వెనకడుగు లేదన్నారు. విద్యార్థుల ఐక్యతకు ఏఐఎస్ఎఫ్ నిదర్శనమన్నారు. ఈ సందర్భంలో వర్సిటీ అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, నాసరయ్య, హేమ్లు నాయక్, రాజేష్ నాయక్, జీవన్ ,సతీష్, నాగరాజు, శివసాయి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల పక్షపాతి కూటమి ప్రభుత్వం

- -బడ్జెట్ లో మైనారిటీలకు అధిక ప్రాధాన్యం
- సీఎం, మైనారిటీ శాఖ మంత్రికి ధన్యవాదాలు
- అసెంబ్లీలో గళం వినిపించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- మరి కొన్ని నిధుల ఆవశ్యకత ఉందని వెల్లడి
- అమరావతిలో హజ్ హౌస్ పై నిర్మాణంపై సభకు విన్నవించిన ఎమ్మెల్యే

**గుంటూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మైనారిటీల అభ్యున్నతి, ఆర్థిక అభివృద్ధికి అహర్నిశలు పాటుపడే గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్.. మరోసారి అసెంబ్లీ సాక్షిగా ముస్లిం



మైనారిటీ కోసం గళం వినిపించారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లో మైనారిటీలకు కేటాయించిన నిధులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూనే మరో వైపు మైనారిటీలకు మరిన్ని పథకాలు, అవసరాల గురించి సభలో ప్రస్తావించారు. మైనారిటీల సంక్షేమం, న్యాయశాఖ అనే అంశంపై సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం ఆవశ్యకత వివరిస్తూనే మైనారిటీల కోసం విద్య, ఉపాధి, రివాల్వింగ్ ఫండ్ వంటి అంశాలకు బడ్జెట్ లో కేటాయింపులపై హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 78 గురుకులాలకు నిధులు నిలిపేస్తే ప్రస్తుత బడ్జెట్ లో రూ.200 కోట్లు కేటాయించారని చెప్పారు. మైనారిటీలకు ఉన్నత విద్య అందించేందుకు అబ్దుల్ కలాం విదేశీ విద్య పథకం ద్వారా రూ.20 కోట్లు కేటాయించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకాన్ని మూలనపడేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డెక్కారని గుర్తు చేశారు. జనవికాస్ యోజన పథకాన్ని గత వైసీపీ నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర గ్రాంట్ కేటాయించి 120 పథకాలను మళ్లీ అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. మైనారిటీ హాస్టల్ విద్యార్థుల కోసం నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా కోటి రూపాయలు రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేయడం చరిత్రాత్మకమని, ఈ ఫండ్ మరికొంత పెంచాలని విన్నవించారు. ఉర్దూను ద్వితీయ లాంగ్వేజ్ గా గుర్తించడంతోపాటు ఉర్దూ ఘర్ లు, షాదీఖానాలను నిధులు కేటాంచారన్నారు. సెంటర్ ఫర్ డెవపల్ మెంట్ మైనారిటీస్ డెవలప్ మెంట్ కు ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. దీంతోపాటు దూదేకుల అభ్యున్నతికి రూ.50 కోట్లు కేటాయించారన్నారు.

# వినుకొండ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా

## -తెదేపా నాయకులు ధ్వజం

**వినుకొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** వినుకొండ వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మతిభ్రమించి అసత్య ఆరోపణ చేస్తున్నారని నియోజకవర్గ తెదేపా నాయకులు మండిపడ్డారు. సోమవారం చీఫ్‌విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు,షమీంఖాన్,మీసాల మురళికృష్ణయాదవ్,రాపర్ల జగ్గారావు,పల్లె మీసాల దాసయ్య మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు వినుకొండ అభివృద్ధికి వరాలు ప్రకటించడాన్ని వైకాపా జీర్ణించుకోకపోతుందన్నారు. ఎమ్మెల్యే జీ.వీ వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తుంటే బొల్లా ఓర్చుకోలేక అక్కసుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వినుకొండ పట్టణ త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి నాడు ఎమ్మెల్యేగా ఉన్న జీ.వీ అప్పటి కేంద్ర మున్సిపల్ శాఖ మంత్రి వెంకయ్య నాయుడు వద్దకు వెళ్లి నిధులు తీసుకొచ్చారన్నారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి ఆదాయాన్ని



పెంచేందుకు కోట్లు విలువచేసే 21.22 ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని మున్సిపాలిటీకి బదలాయించి అభివృద్ధికి 146 జీవోను 2019లో తీసుకురావడం జరిగిందన్నారు. అదే విధంగా పట్టణంలో 100 పడకల ఆసుపత్రి ప్రతిపాదన చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారని తెలిపారు. 2019లో ఎమ్మెల్యే అయిన బొల్లా అభివృద్ధిని పక్కనపెట్టి ఐదేళ్ళు అధికారం అడ్డం పెట్టుకొని వందల కోట్లు అక్రమార్జనకు పాల్పడ్డారే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. జీ.వీపై నోటికొచ్చినట్లు అసత్య ఆరోపణలు,నిరాధారణమైన విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# అభిల్ కలాం థెరిస్సాసేవా సొసైటీకి సీఎం ప్రశంసలు



**వినుకొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** వినుకొండ ప్రాంతంలో అభిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ ఫౌండర్ చందోలు నాగవాణి ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక అభినందించారు. వినుకొండకు సీఎం విచ్చేసిన సందర్భంగా చేపట్టిన సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీలో భాగంగా సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయన స్వయంగా తెలుసుకున్నారు. రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్త హీనత గల గర్భిణీ స్త్రీలకు ప్రాణదానం చేయడం పట్ల చంద్రబాబు ఎంతో సంతోషం వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుందని,గర్భిణీ స్త్రీలకు ఇచ్చే కిట్ బాగున్నాయని,నార్మల్ డెలివరీసు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా చందోలు నాగవాణి సీఎం దృష్టికి తీసుకొచ్చారు. సొసైటీ సేవా కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్లాలని సీఎం పేర్కొన్నారు.

# భద్రతా ఏర్పాట్లు పరిశీలన

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనంలో వరుసగా 9వ రోజు నిర్వహించబడుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం




క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. అసెంబ్లీ భవనం పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నియంత్రణ విధానాలు, వాహనాల తనిఖీలు, సీసీటీవీ పర్యవేక్షణ బీడీ టీమ్ తనిఖీ లు తదితర అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించే వారికి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులు,అధికార అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరాదని ప్రవేశ ద్వారాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఐ.ఎస్. డబ్ల్యూ వారితో సమన్వయ తో డ్యూటీ లు నిర్వహించాలన్నారు.వీవీఐపీ, వీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకొని అసెంబ్లీ భవనం లోపలికి వెళ్లే ప్రతి ఒక్కరిని జిల్లా భద్రతా విభాగం సిబ్బంది ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అదేవిధంగా మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజీ స్కానర్లుతో సమర్థవంతంగా తనిఖీ చేయాలన్నారు. వీవీఐపీ, వీఐపీల రాకపోకల మార్గాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులకు దిశానిర్దేశం చేశారు. రూట్ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, రూట్ మొబైల్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, బాంబ్ డిస్పోజల్,డాగ్ స్క్వాడ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అనుమతించిన వాహనాలను మాత్రమే నిర్దిష్ట సమయాల్లో ప్రవేశపెట్టాలని, పార్కింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు ముందస్తుగా తెలియజేసి, సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. సమావేశాల సమయంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా కొనసాగిస్తూ, ఎలాంటి అప్రమత్తత లోపం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా లోటస్ పాయింట్,ఉండవల్లి కేవ్స్ అప్పారావు చెక్ పోస్ట్ వెంకటపాలెం చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నార్త్ డిఎస్పీ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో గట్టిగా నిఘ ఏర్పాటు చేశారు. ప్రతి అనుమానస్పద వ్యక్తులను తనిఖీ చేసి అసెంబ్లీ వైపు శాంతి భద్రతుల సమస్య రాకుండా అప్రమత్తం ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ (ఎల్ వీ) తిగిజు రవికుమార్, తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ,ఎస్బి డీఎస్పీ,శ్రీనివాసులు,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికలో ఆర్.వి.ఆర్‌జె.సి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఇటీవల తమ కళాశాలలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ యూవరల్డ్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 7 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.5.5 లక్షల ప్యాకేజీతో నియామకం కల్పించడంతో పాటు, ఇంటర్న్‌షిప్ కాలంలో నెలకు రూ.25,000 స్టైపెండ్ అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సోమవారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సాంకేతిక విద్యను అందించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుసంధానంగా నిపుణుల ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను మరింత సులభతరం చేస్తున్నాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, యూవరల్డ్ ప్రాంగణ నియామ కాల్లో ఏ.ఐ ఎమ్.ఎల్ విభాగం నుండి ఒకరు, సి.ఎస్.ఈ విభాగం నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికై మొత్తం 7 మంది ఉద్యోగాలను



సాధించడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు విద్యార్థులను అభినందించారు.

# ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లిను కలిసిన చిన్నారి పునర్విక తల్లిదండ్రులు

## తక్షణమే స్పందించి అత్యవసరంగా ప్రభుత్వం దృష్టికి లేఖ

**మంగళగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి గ్రామానికి చెందిన జంపాల సురేష్ - పుష్పావతి దంపతుల పది నెలల చిన్నారి పునర్విక తో కలిసి సోమవారం




మంగళగిరి-తెనాలి ఫ్లైఓవర్ సమీపంలోని వారి కార్యాలయంలో ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ను కలిసి, లిఖితపూర్వక అర్జీని అందజేశారు. ప్రస్తుతం చిన్నారి పునర్విక"స్పైనల్ మస్కులర్ ఎట్రోఫీ" అనే అరుదైన, ప్రాణాంతక జన్యు వ్యాధితో జీవన పోరాటం చేస్తోంది. చికిత్సలో భాగంగా విదేశాల నుంచి జీన్ థెరపీ ఇంజక్షన్ తెప్పించాల్సి ఉంది. దీని ఖర్చు సుమారు రూ.16 కోట్లు కావడంతో వారు నిరుపేదలు కావడంతో దాతల నుంచి సహకారం కోరుతున్నారు.చిన్నారి పునర్విక పరిస్థితిని చూసి చిల్లపల్లి శ్రీనివాసరావు ఆవేదనకు గురైన ఈ సమస్యను మానవతా దృక్పథంతో తక్షణమే స్పందించి అత్యవసరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగాచిల్లపల్లి శ్రీనివాసరావు గౌరవ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక లేఖలు రాసి, చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు తక్షణ జోక్యం చేయాలని, తగిన వైద్య సేవలు పూర్తి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, దాతలు, సామాజిక సంస్థలు, సహృదయ ప్రజలు అందరూ కలిసివచ్చి చిన్నారి పునర్విక శ్రీ ప్రాణాలను కాపాడి, జంపాల సురేష్ కుటుంబంలో వెలుగులు నింపాలని చిల్లపల్లి శ్రీనివాసరావు కోరారు కోరారు.

# నరసరావుపేటలో కౌలు రైతుల సమస్యలపై 30 గంటల దీక్షలు ప్రారంభం

నరసరావుపేట,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త సాగు దారులలో 70 శాతం మందికి పైగా ఉన్న కౌలు రైతుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రాధాకృష్ణ విమర్శించారు. కౌలు రైతుల హక్కుల సాధనకు సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు నరసరావుపేట పట్టణం గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద 30 గంటల నిరవధిక దీక్షలు సోమవారం ప్రారంభం కాగా దీక్షలలో కూర్చున్న వారికి గాంధీ స్మారక సమితి అధ్యక్షులు ఈదర గోపిచంద్ పూల మాలలు వేసి ప్రారంభింప చేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డు మంజూరుకు గత వైసిపి ప్రభుత్వం భూ యజమాని సంతకం తప్పనిసరి చేసిందన్నారు.తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే కౌలు రైతుల కోసం సమగ్ర చట్టం చేస్తామని, గ్రామ సభలు జరిపి కౌలు రైతులను గుర్తించి సిసిఆర్‌సి కార్డులు మంజూరు,"అన్నదాత సుఖీభవ వర్తింపజేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని విమర్శించారు. నాడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి సొంత నిధులతో ఆర్థిక సాయం చేశారని అధికారం లోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు.కౌలు రైతుల చట్టం పటిష్టంగా అమలయ్యే వరకు దశల వారీగా సంఘం ఆధ్వసిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావులు మాట్లాడుతూ కౌలు రైతులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతున్నారన్నారు. సభలు .చీడ, పీడలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. దేశానికి వెన్నుముక అయిన వ్యవసాయ రంగాన్ని రైతులను నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించిన పరిస్థితి లేదన్నా రు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించడంతో పాటు చారిత్రాత్మక రైతాంగ పోరాటాన్ని దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.పిచ్చారావు, రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి రవిబాబు, కౌలు రైతు సంఘం నాయకులు కామినేని రామారావు, పెండ్యాల మహేష్, తిమ్మిశెట్టి హనుమంతరావు, అమరలింగేశ్వరరావు, కొండ్రు ఆంజనేయులు, కల్లూరి రామారావు, శ్రీనివాస రెడ్డి, అప్పిరెడ్డి,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకులకు ధనార్జనే ధ్యేయం

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, వైకాపా నాయకులు సుధాకర్ బాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** తెలుగుదేశం నాయకులకు ధనార్జన ధ్యేయమని వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైకాపా టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షులు టిజెఆర్ సుధాకర్ బాబు అన్నారు. విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడారు.డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు వినుకొండ సభలో మాట్లాడుతూ కోటప్పకొండ తిరుణాలను నేనే మానిటరింగ్ చేశానని చెప్పుకుంటున్నాడని, అంతకంటే సిగ్గుచేటైన విషయం ఇంకొకటి లేదన్నారు.గత 50 సంవత్సరాల లో ఎన్నడూ లేని విధంగా కోటప్పకొండ తిరుణాలలో మద్యం ఏరులై పారిందని, తిరుణాలలో అర్ధ నగ్న నృత్యాల ప్రదర్శనలు నిర్వహించారని, తెలుగుదేశం నాయకులు చిన్న,చిన్న వ్యాపారస్తుల ను సైతం వదిలి పెట్టకుండా వారి దగ్గర నుంచి అక్రమంగా మామూలు వసూలు చేశారని గుర్తు చేశారు. రైతుల స్థలాలకు కప్పం వసూలు చేశారని, ఇదేనా నీవు చేసిన మానిటరింగ్ చంద్రబాబూఅని సూటిగా ప్రశ్నించారు.విప్పర్ల గ్రామంలో నిర్వహించిన క్యాసినోలు నీ మానిటరింగ్ తోనే చేశారా చంద్రబాబు అని ప్రశ్నించారు?. కేంద్రంలో కూటమి ప్రభుత్వ సారధ్యంలోనే సిబిఐ సంస్థ పనిచేస్తున్నప్పటికీ ,సిబిఐ సంస్థ తిరుపతి లడ్డు నెయ్యిలో ఎటువంటి కొవ్వు పదార్థాలు కలవలేదని చెప్పినప్పటికీ ప్రజల్ని ఎందుకు పక్కదోవ పట్టిస్తున్నావు చంద్రబాబు? నీకు మోడీ ప్రభుత్వం మీద నమ్మకం లేదా అన్నారు.ఇందాపూర్ డైరీ కి ,హెరిటేజ్ డైరీ కి ఎటువంటి సంబంధం లేకపోతే ఎమ్మెల్సీ సభలో ఎందుకు చర్చ జరపటం లేదన్నారు.ఇందాపూర్ డైరీ కి హెరిటేజ్ సంస్థకు ఎటువంటి సంబంధం




లేకపోతే 2250 కోట్ల హెరిటేజ్ డైరీ షేర్లు ఎందుకు పడిపోయాయి చెప్పాలన్నారు.రాష్ట్రం హత్యలు, అత్యాచారాలతో అట్టుడికి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి,నిర్మల సీతారామన్ కి,శంకుస్థాపనల సమయంలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను బూట్లు వేసుకొని ఇచ్చిన సీఎం చంద్రబాబు హైందవ సమాజం గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని ఎద్దేవ చేశారు . ఇన్ని ఘోరమైన అపచారాలు చేస్తున్న చంద్రబాబు నాయుడు సార్నధ్య లోని తెలుగుదేశం పార్టీ మట్టి కొట్టుకొని పోవడం ఖాయమని ,ఆ దేవదేవుడైన వెంకటేశ్వర స్వామి తో ఎవరు పెట్టుకున్నా సరే నాశనం అయిపోతారన్నారు . ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ వీరారెడ్డి గారు ,పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీముల్లా ,అచ్చి శివకోటి, పచ్చవ రవీంద్రబాబు, మూరబోయిన శ్రీనివాసరావు తన్నీరు శ్రీనివాసరావు, మరియు పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి : సహకార సంఘాల జేఏసీ

**మాచర్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో



ఉద్యోగులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సహకార పరపతి సంఘం ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం బాధాకరమన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేదన్నారు. ఏళ్ల తరబడి తక్కువ జీతానికే విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ నెం 36ను వెంటనే అమలు చేసి, 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలతోపాటు, మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ చట్టప్రకారం చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రిటైర్మెంట్ 62 సంవత్సరాల నిబంధనను సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలన్నారు. జేఏసీ తలపెట్టిన డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు. నిరసన తెలిపిన వారిలో పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, మాచర్ల, వెల్దుర్తి, దుర్గి జేఏసీ నాయకులు జింకల చెన్నయ్య, పి.రాజాసాగర్‌రెడ్డి, ఎస్.బ్రహ్మేశ్వరరావు, బి.రామకృష్ణ, ఇ.వెంకటేశ్వర్లు, బి.కొండలరావు, షేక్ లాల్ అహ్మద్, ఎస్ జానీబాషా, హెచ్ సాంబశివరావు, ఐజాక్, ఎం.గురవయ్య, కె.సాంబశివరావు, మల్లికార్జునరెడ్డి, పి.వెంకటేవ్వర్లు, జి.గోపి, అంకమరావు, అరుణ, వీరారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు అమ్మినవారి పై కఠినన చర్యలు : సిఐ శరత్‌బాబు

**కారంపూడి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో డ్రగ్స్ వద్దు బ్రో నినాదంపై విద్యార్థులకు అవగాహన సదస్సు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కారంపూడి సర్కిల్ సీఐ శరత్‌బాబు మాట్లాడుతూ గంజాయి, తంబాకు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టిసారించి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల జరిగే అనర్థాలను తల్లిదండ్రులకు, తెలిసిన వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. డ్రగ్స్ వద్దు... చదువు ముద్దు అనే నినాదంతో ప్రతి విద్యార్థి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. చదువుల్లో ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. డ్రగ్స్ అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ నినాదంతో స్కూల్స్, కాలేజీల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో అమ్మకాలు జరిపే దుకాణ



యమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అనిల్‌కుమార్, ఈగల్ టీం సిబ్బంది రామకృష్ణ, సురేష్, మల్లీశ్వరి, జానీ తదితరులు పాల్గొన్నారు.

# హిల్స్ వెంచర్ యజమానులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్

**నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పమిడిమర్రు గ్రామ రైతు ఏడుకొండలు భూమిని కాజేయాలని చూస్తున్న నంది హిల్స్ వెంచర్



యజమానులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా చేశారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు గ్రీవెన్స్ డే లో అర్జీలను అందజేశారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, పమిడిమర్రు గ్రామానికి చెందిన గాలం చిన్న ఏడుకొండలు అనే రైతు పెట్లూరివారి పాలెం రెవిన్యూలోని భూమి సర్వే నంబర్ 2931 2931 ఏ లో 1 86 సెంట్లు భూమిని పక్కనే ఉన్న నంది హిల్స్ వెంచర్ వారు భూమిని తమకు అమ్మాలని ఒత్తిడి చేయడంతో రైతు ఒప్పుకోలేదన్నారు. దీంతో కక్ష పెంచుకున్న వెంచర్ యజమానులు దౌర్జన్యంగా రైతు పొలం గట్లు ట్రాక్టర్లతో తొలగించి రైతును కొట్టి నరసరావుపేట రూరల్ పోలీస్ వారిని మేనేజ్ చేసి రైతు పైన బెల్లంకొండ, నరసరావుపేట తదితర స్టేషన్లలో అక్రమ కేసులుబనాయించారన్నారు.దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా జెసి ఈ సమస్యను పరిశీలించి రైతుకు న్యాయం చేస్తామని అన్నట్లు తెలిపారు. రైతు భూమితో పాటు గ్రామ పొలిమేర, రైతును కొట్టి దౌర్జన్యం చేసిన వెంచర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుని రైతుపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎం సీనియర్ నాయకులు నల్లపాటి రామారావు, వై. వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్వలి, బీసీ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు రైతు గాలం చిన్న ఏడుకొండలు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఏఎం కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై వర్క్ షాప్

**రొంపిచర్ల,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో విద్యార్థులు ప్రావీణ్యం సాధించి నూతన ఆవిష్కరణలు రూపొందించాలని బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు యు.శ్రీనివాస్ అన్నారు. నరసరావుపేట మండలం కేసనుపల్లి గ్రామం లోని ఎంఏఎం ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ సోమవారం వర్క్‌షాప్ జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ వినియోగం, పరిశ్రమల్లో జరుగుతున్న ఏఐ విప్లవం, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు, అవసరమైన సాంకేతిక నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాల శిక్షణకు ఇటువంటి వర్క్ షాప్ లు దోహదం చేస్తాయన్నారు.కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ అవసరమన్నారు.




కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జె. రవిశంకర్, హెచ్ఒడిలు రాధిక, నవీన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానానికి రూ.1,00,000 విరాళం

**గుంటూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, సూరేపల్లి గ్రామ వాస్తవ్యులు రావు భాస్కర్ రావు సోమవారం రూ. 1,00,000/ లు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా చైర్మన్ మరియు ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.



### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వలన

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ముప్పు

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ



అరవింద బాబు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఐ) వల్ల సమాజంలో ఏర్పడుతున్న నిరుద్యోగ సమస్యపై గళమెత్తారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మానవ వనరుల వినియోగం తగ్గి, లక్షలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ.. "ప్రస్తుతం మనం సైంటిఫిక్‌గా ఎంత ముందుకు వెళ్తున్నామో, అంతే స్థాయిలో ఉద్యోగాల కోతను కూడా చూస్తున్నాం. గతంలో 100 మంది అవసరమైన చోట, ఇప్పుడు ఐ మరియు క్వాంటం వ్యాలీ వంటి సాంకేతికతల వల్ల కేవలం 10 మందే సరిపోతున్నారు. దీనివల్ల మిగిలిన 90 శాతం మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు తమ ఉపాధిని కోల్పోతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అని చెప్పి గ్రామాలకు వచ్చిన యువత, కొద్ది కాలానికే ఉద్యోగాలు పోయి మానసిక వేదనకు గురవుతున్నారు." అని పేర్కొన్నారు. ఈ ప్రభావం కేవలం సాఫ్ట్‌వేర్ రంగంతోనే ఆగదని, భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు వంటి ఇతర వృత్తి నిపుణులపై కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఇది ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని, ఉద్యోగాలు కోల్పోయిన యువతకు మరియు వారి కుటుంబాలకు అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సాంకేతిక మార్పుల వల్ల ఉపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.

## విచారణలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానంలో వేధింపులకు, ఒత్తిడిలకు గురి



చేయడం వల్ల దేవస్థానంలో పనిచేస్తున్న చిరు ఉద్యోగి చిరుమామిళ్ల నరసయ్య విధులు నిర్వహిస్తూ చనిపోయాడని ఉన్నతాధికారులకు జనసేన నాయకులు తెలిపారు. కోటప్పకొండపై ఉన్న సమస్యలపై గతంలో జనసేన పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. దానిపై సోమవారం గుంటూరులోని దేవదాయ శాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ విచారణకు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు హాజరయ్యారు. సుమారు 3 గంటల పాటు విచారణకు సహకరించి, విచారణ సమయంలోనే స్టేట్మెంట్లు కూడా వారి సమక్షంలోనే రాసి ఇచ్చారు. విచారణలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు షేక్. అద్రూఫ్, మిరియాల సోము, కృష్ణంశెట్టి ఏడుకొండలు, పసుపులేటి పార్థసారధితో పాటు కోటప్పకొండ ఈవో దాసరి చంద్రశేఖర్, సూపరింటెండెంట్ చల్ల శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర రావు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన ప్రముఖ దినపత్రిక సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర రావు కుటుంబాన్ని పల్నాడు జిల్లా వైయస్సార్సీపీ



వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం పరామర్శించారు. రిపోర్టర్ చంద్రశేఖర్ తండ్రి యం.జగన్నాథరావు కనుమూయడంతో ఆ సమాచారం తెలుసుకొని డాక్టర్ గోపిరెడ్డి వారి ఇంటికి వెళ్లారు. జగన్నాథరావు భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రిపోర్టర్ చంద్రశేఖర రావు తో పాటు వారి సోదరులను పలకరించి ధైర్యం చెప్పారు. భగవంతుడు జగన్నాథరావు ఆత్మకు శాంతి కలిగించాలని, వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకొని మనోధైర్యంతో ఉండే విధంగా ఆశీస్సులు ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు, నరసరావుపేట నియోజకవర్గం ముస్లిం మైనారిటీ సెల్ వైయస్సార్సీపి అధ్యక్షులు షేక్ శిలార్ బాషా, శికినం వీరేంద్ర బాబు వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్‌తో విజ్ఞానం,నైపుణ్యం వినోదం

**పెదకూరపాడు,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** విద్యార్థులను"పుస్తకాల జ్ఞానం" నుండి వాతావరణం మరియు ఉపాధి అవకాశాలను నేరుగా చూసి అర్థం చేసుకోవడానికి




"ఆచరణాత్మక నైపుణ్యాల" వైపు మళ్లించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాలలో ఒకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ ను 6,7,8 తరగతుల విద్యార్థులకు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గుంటూరులో 30 సంవత్సరాల తర్వాత ఏర్పాటు చేసిన "మెడ్ ఫ్యూసిన్ మెగా మెడికల్ ఎగ్జిబిషన్" మరియు లాం లోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంను, రీసెర్చ్ విభాగమును సందర్శించడం ద్వారా అనేక విషయాలను అవగాహన చేసుకున్నారు. ఈ విజిట్ లో విద్యార్థులు విజ్ఞానం, నైపుణ్యంతో పాటు వినోదాన్ని పొందారు. ఇది పరిశ్రమల పనితీరు, ఆధునిక నైపుణ్యాలు, వృత్తిపరమైన సహాయపడుతుందని ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస రెడ్డి అన్నారు. పరిశ్రమలు లేదా కార్యాలయాలు నిజంగా ఎలా పనిచేస్తాయో కళ్లారా చూడటం, ప్రస్తుతం మార్కెట్లో ఏ నైపుణ్యాలకు డిమాండ్ ఉందో, ఏయే ఉద్యోగాలకు ఎలాంటి శిక్షణ అవసరమో తెలుసు కోవడం, తగిన కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడం, పని సంస్కృతిని అర్థం చేసుకోవడం, సైద్ధాంతిక చదువుకు ఆచరణాత్మక అనుభవాన్ని జతచేసి, ఉద్యోగం పొందే అవకాశాలను పెంచుకోవడం లాంటి అంశాలను తెలుసుకుంటారని ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ ఖనీదా, సునీత, సౌజన్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రజా సమస్యల అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ::** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల



సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 151అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అనుమానాస్పద మృతి

గురజాలటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతిచెందిన సంఘటన సోమవారం గురజాల పట్టణంలో చోటుచేసుకుంది. ఉదయం సమయంలో పట్టణంలోని రైల్వే ట్రాక్‌పై ఓ వివాహిత తీవ్ర గాయాలతో పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు 108 వాహనం ద్వారా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. సదరు వివాహిత పట్టణంలో ఓ ప్రైవేటు కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న అంచె కిషోర్‌బాబు భార్య వైష్ణవిగా గుర్తించారు. భార్యాభర్తలు ఉద్యోగ రీత్యా రెండేళ్లుగా గురజాల పట్టణంలో జీవిస్తున్నారు. కాగా మృతురాలు వైష్ణవి తల్లిదండ్రులు వీరశెట్టి పద్మజ, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ తమ కుమార్తె మృతికి అత్తింటి వారి వేధింపులే కారణమన్నారు.



తమ కుమార్తెను ఆమె భర్త చిత్రహింసలకు గురి చేసేవాడన్నారు. కొన్ని రోజులుగా భార్యభర్తల మధ్య విభేదాలున్నాయన్నారు. తమ అల్లుడు కిషోర్ తమ కుమార్తెను చంపి రైల్వే పట్టాలపై పడవేశారని ఆరోపించారు. ఈ మేరకు గురజాల పట్టణ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు. మృతురాలు ఓ ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. ఈమెకు ఆరేళ్ల కుమారుడు ఉన్నారు.

## న్యాయవాదుల నిరసన

**గురజాలటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కర్నూల్ న్యాయవాది పవన్‌కుమార్‌పై దాడి చేసిన సీఐ విక్రమసింహపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు ఆధ్వర్యాన న్యాయవాదులు సోమవారం స్థానిక కోర్టు వద్ద నిరసన వ్యక్తం చేశారు. కోర్టు ప్రాంగణం నుంచి మెయిన్ గేటు వరకు ర్యాలీ జరిపారు. తమ విధులను బహిష్కరించారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కెవి నాగార్జున, బీఎన్‌వి హనుమంతురావు, కొంగర హరిసత్యనారాయణ, బారెడ్డి నాగిరెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, డివి రాధాకృష్ణ మూర్తి, హుస్సేన్ ఖాన్, ప్రభుదాసు, కనకం ఆదినారాయణ, ఆచంట శ్రీనివాసరావు, జక్కా చెన్నకేశవరావు, కత్తి చలమరాజు, క్రరా చిన కోటేశ్వరరావు, కావూరి రామకృష్ణ, నిమ్మల శ్యామలాదేవి, లింగరాజు, జ్ఞానసుందరి, నరసింహారెడ్డి, సురేష్, బూసా రామాంజినేయులు, సైదా, అనిల్, తిరుమలేశ్వరరావు, నాగలక్ష్మి, ఝాన్సీ, మణిదీప్, సురేష్, సువర్ణకుమార్, అనిల్, నాగూర్ మస్తాన్, సాల్మన్‌రాజు, చిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వరాలుతో వినుకొండకు ఇక మంచి రోజులే

**వినుకొండ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వినుకొండ పర్యటనలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధికి భారీగా వరాలు కురిపించడంతో మంచి రోజులు వచ్చాయని ప్రజలు సంబరపడుతున్నారు. చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన అభ్యర్థనల మేరకు





సీఎం సానుకూలంగా స్పందించారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లోకి వినుకొండను చేరుస్తామని సీఎం ప్రకటించారు. వినుకొండ పట్టణంలో ఇప్పుడున్న ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా చేసేందుకు,ట్రామాకేర్,డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఉపయోగపడేలా పీ4 విధానంలో ఎన్నెస్పీ స్థలం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణను ఆదేశించారు. పశు,వ్యవసాయ కళాశాలల్లో ఏదో ఒకటి లేదా రెండు కలిపి ఏర్పాటు చేస్తామని చెప్పారు. బస్టాండ్ ఆధునీకరణతోపాటు పల్నాడు వాటర్‌గ్రిడ్ ఫేజ్1లో మాచర్ల,గురజాలతోపాటు వినుకొండను కూడా చేరుస్తామన్నారు. జన్మభూమి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన జీ.వీని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ఎవరికీ దక్కని గౌరవం ప్రజలు ఇచ్చారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సీఎం చంద్రబాబు తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళడంలోనూ,అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కోరడంలోనూ ఎమ్మెల్యే జీ.వీ పూర్తిస్థాయిలో సీఎం పర్యటనను సద్వినియోగం చేసుకోవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రైవేటు స్కూల్ వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన

### విద్యార్థిని అకారణంగా కొట్టారని ఆరోపించిన తల్లిదండ్రులు

**నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** నరసరావుపేటలోని ప్రకాష్ నగర్ లోని ఒక ప్రైవేట్ స్కూలు ఎదుట పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై స్కూల్ ప్రిన్సిపాల్



అకారణంగా చెయ్యి చేసుకున్నారని ఆరోపిస్తూ ఆందోళన జరిగింది. విద్యార్థినీ, వారి కుటుంబసభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఆందోళన చేశారు. విద్యార్థినీ పాఠశాల ప్రిన్సిపాల్ ఎందుకు కొట్టారో కారణం తెలపాలని నిలదీశారు. పాఠశాల యాజమాన్యం సరియైన సమాధానం ఇవ్వకపోవడంతో స్కూల్ యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని పాఠశాల ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ తమ కుమార్తెను అన్యాయంగా కొట్టడమేంటని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నరసరావుపేట వన్ టౌన్ సిఐ ఫిరోజ్ తన సిబ్బందితో కలిసి ఆందోళనను విరమించేలా చేశారు. అనంతరం, విద్యార్థిని తల్లిదండ్రులు నరసరావుపేట ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చినా పోలీసులు పట్టించుకోవడం లేదంటూ వారు ఆరోపించారు. తమకు అధికార పార్టీ నాయకులు అండదండలు ఉన్నాయని, మీరు ఏం చేయలేరని తమను బెదిరిస్తున్నారని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు. ప్రస్తుతం నరసరావుపేటలోని విద్యాసంస్థలు వ్యాపార సంస్థలుగా మారాయిని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కోట సాయికుమార్ పేర్కొన్నారు. స్కూల్ డైరెక్టర్ అకారణంగా విద్యార్థిని కొట్టడం అమానుషమన్నారు. విద్యార్థిని కొట్టడం మాట వాస్తవమేనని స్కూల్ యాజమాన్యం ఒప్పుకున్నట్లు చెబుతున్నారని తెలిపారు. అకారణంతో కొట్టిన స్కూలు యాజమాన్యాన్ని తప్పించేందుకు రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. యాజమాన్యంపై కేసు నమోదు చేయకపోతే విద్యార్థి సంఘాలతో కలిసి నరసరావుపేటలో పాఠశాల బంద్ కు పిలుపునిస్తామని హెచ్చరించారు. స్కూల్ డైరెక్టర్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మంచినీటి బోరు, మోటారు ఏర్పాటు

విజయపురిసౌత్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మాచర్ల మండలం తాళ్లపల్లి ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, వడియ రాజుల బజారు, బీసీ కాలనీల్లో ప్రజల తాగునీటి సమస్యను తీర్చేందుకు మంచినీరు బోరు, మోటారును సోమవారం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచి దేరంగుల కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మంచినీటి బోరు, మోటారును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ గోపిరెడ్డి, రామిశెట్టి సైదారావు, సాయిబోయిన మోహనరావు, కొండ హుస్సేన్, మేకల వెంకటేశ్వర్లు, దేరంగుల హనుమంతరావు, జూకూరి సత్యం, దేరంగుల చిన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఆర్‌జేసీలో విద్యార్థులకు అవగాహన

**విజయపురిసౌత్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** స్థానిక ఏపీఆర్‌జేసీలో విద్యార్థులకు అవగాహన సదస్సును రూరల్‌సీఐ షేక్ నఫీజ్‌బాషా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్ దూరంగా ఉండటం ప్రతి విద్యార్థి బాధ్యత అన్నారు. ర్యాగింగ్ అనేది చట్టపరంగా నేరమన్నారు. సోషల్



మీడియాలో అపరచిత వ్యక్తులతో చాట్ చేయడం, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. డ్రగ్స్ వల్ల దుష్ప్రభావాలు, ర్యాగింగ్ ప్రమాదాలు, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు. చిన్నచిన్న విషయాలకు గొడవలకు పాల్పడితే భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. లక్ష్యసాధనపై దృష్టిపెట్టి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ ఎస్సై అశోక్, కళాశాల ప్రిన్సిపల్ సరోజిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంత్ గాడ్గే మహారాజ్ జయంతి

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** నరసరావుపేటలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం సంత్ గాడ్గే మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగునల శ్రీను మాట్లాడుతూ భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ అనే కార్యక్రమాన్ని 100 సంవత్సరాల కిందట సంత్ గాడ్గే బాబా నిర్వహించారని తెలిపారు. విద్య ద్వారానే అణగారిన వర్గాలు సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, స్వాతంత్ర్యానికి ముందే 150 విద్యాలయాలు స్థాపించిన మహోన్నతమైన వ్యక్తి సంత్ గాడ్గే బాబా పేర్కొన్నారు. ఫాదర్ ఆఫ్ ది క్లీన్లీనెస్ చరిత్రలో పరిశుభ్రతే దైవమని నిర్వచించిన తొలి సంస్కర్త అన్నారు. సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి సంత్ గాడ్గే బాబా నామకరణం చేయాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తూ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పోతర్లంక రవికుమార్, నాగారపు గురు ఆంజనేయులు, సుతారం విశ్వేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, పట్టపు శ్రీరాములు, దమ్మాటి మల్లికార్జునరావు, భత్తుల రాజశేఖర్, సుంకుల మస్తాన్రావు, రాంబాబు, శ్రీరాములు, కోటేశ్వరరావు, శ్రీను తదితరలు పాల్గొన్నారు.

# మంచి మనసును చాటుకున్న విద్యార్థులు

**మాచర్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** స్థానిక నారాయణ స్కూల్లో మూడో తరగతి చదువుతున్న అన్నాచెల్లెళ్లు ఒరుగంటి గహన్, రెండో తరగతి చదువుతున్న నిత్య తమ మంచి మనసును చాటుకున్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన చిన్నారి పునర్విక అరుదైన వ్యాధితో పుట్టడంతో పరీక్షించిన వైద్యులు వైద్యానికి రూ.16 కోట్లు ఖర్చు అవుతుంది. దిక్కుతోచని చిన్నారి తల్లిదండ్రులు తమ బిడ్డను బతికించాలంటూ ప్రభుత్వాన్ని, ప్రజలను సోషల్ మీడియా ద్వారా తమ కష్టాన్ని చెప్పుకున్నారు. చిన్నారి అనారోగ్య పరిస్థితికి చలించిన గహన్, నిత్యలు తమవంతు సహాయం చేద్దామని తండ్రి ఒరుగంటి పురుషోత్తంను కోరారు. ఒక చిన్న ప్రాణాన్ని కాపాడేందుకు మీ చేయూత కావాలని ప్లకార్డు పట్టుకుని వీధుల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ సహాయం అభ్యర్థించారు. స్థానికులు చిన్నారికి తమవంతు సహాయాన్ని అందజేశారు. త్వరలోనే సేకరించిన నగదును పునర్వికకు వైద్యఖర్చుల కోసం పంపనున్నట్లు పురుషోత్తం తెలిపారు. చిన్నవయసులోనే పెద్దమనసు చాటుకున్న గహన్, నిత్యలను స్థానికులు పలువురు అభినందిస్తున్నారు.





# బాపట్ల జిల్లా వార్త

## సకాలంలో బీచ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి



**నిజాంపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** బీచ్ రోడ్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతానికి గుర్తింపు పెరుగుతుందని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని దిండి పరిశావారిపాలెం నుంచి సముద్ర తీరం వరకు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న బీచ్ రోడ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ నిర్మాణం వల్ల సముద్ర తీరానికి చేరేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ రోడ్ నిర్మాణం వల్ల ప్రజలకు, మత్స్యకారులకు, పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రోడ్ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆయన సూచించారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ,ప్రజావేదిక సభ



**నిజాంపట్నం, ఫిబ్రవరి 23 , ప్రభాతవార్త:** మండలంలోని 15 పంచాయితీలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్, పంచాయితీరాజ్‌శాఖ ద్వారా చేసిన పనులకు సామాజిక తనిఖీ ప్రజావేదికను ఈనెల 24న నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామన్నారు.

# బాధితుల గోడు విన్న ఎస్పీ..

## సమస్యల పరిష్కారానికి భరోసా!



**బాపట్ల,ఫిబ్రవరి23. ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం బాధితుల వినతులతో కిక్కిరిసింది. జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ స్వయంగా అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 70 మంది బాధితులు తరలివచ్చి తమ ఆవేదనను ఎస్పీ కి వినతిపద రూపంలో అందించారు.ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీల్లో ఎక్కువగా భర్త, అత్తారింటి వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నాయి. వీటితో పాటు భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల్లో మోసపోయామంటూ బాధితులు వాపోయారు. ఎస్పీ బాధితులతో ముఖాముఖీ మాట్లాడి, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. చట్టపరిధిలో విచారించి, నిర్ణీత గడువులోపు న్యాయం చేస్తామని వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితుల పట్ల కఠినంగా వ్యవహరించినా లేదా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి అర్జీపై తీసుకున్న చర్యల నివేదికను వెంటనే జిల్లా కార్యాలయానికి పంపాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి. ప్రభాకర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గడువు లోగా అర్జీల పరిష్కారం : జేసి భావన వశిష్ట

**బాపట్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అలసత్వం వహించకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త



కలెక్టర్ భావన వశిష్ట అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా అర్జీదారులు తరలివచ్చారు. జేసీ అర్జీదారుల వద్దకు వెళ్లి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. అర్జీలను కేవలం ఫైళ్లుగా చూడకుండా, వాటిని నిశితంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.గడువు ముగిసినా పరిష్కారం కాని అర్జీలు ఒక్కటి కూడా ఉండకూడదని స్పష్టం చేశారు.మండలాల వారీగా సమస్యల పరిష్కారంపై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో పనితీరును అడిగి తెలుసుకున్నారు.జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 197 అర్జీల నమోదుసోమవారం నాటి కార్యక్రమంలో మొత్తం 197 వినతులు నమోదయ్యాయి. అధికారుల చిత్తశుద్ధితోనే ప్రజల సంతృప్తి స్థాయి పెరుగుతుందని, ప్రజా సేవలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జేసీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఆర్వో లవన్న, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. విజయమ్మ, గుంటూరు జెడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతోనే చేనేత పరిశ్రమ సంక్షేమం సాధ్యం

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** చేనేత పరి శ్రమపై ఆధారపడుతున్న కార్మికుల సంక్షేమం నెరవేరాలంటే ఉద్యమాలు కొనసాగించాల్సిందేనని చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుడు



గొట్టుముక్కల బాలాజీ అన్నారు.సోమవారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో నిర్వహించిన చేనేత గర్జన కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు.వేమూరు,రేపల్లె నియోజకవర్గాల నుంచి భారీగా చేనేత కార్మికులు చేనేత గర్జన కార్యక్రమానికి తరలివచ్చి సంఘీభావం తెలియజేశారని తెలిపారు.ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు హామీలిచ్చి అధికారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అమలులో మాత్రం తాత్సారం చేస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ.203 కోట్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు.చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి నాయకుడు మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు.చేనేత గర్జన కార్యక్రమం విజయవంతానికి కారకులైన కార్మికులు,సహకార సంఘాల నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.భవిష్యత్‌లో ఐక్య కార్యాచరణ కమిటీ నిర్వహించే పోరాటాలలో కార్మికులు సంఘటితంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో చేనేత సంఘాల నాయకులు దీపాల సత్యనారాయణ,కొడాలి రామకోటేశ్వరరావు,బట్టు నాగమల్లేశ్వరరావు,కె. వీరమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బార్‌లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకోవాలి : సిఐ దివాకర్



**రేపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణంలో బార్ లైసెన్స్‌ల మంజూరుకు బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిఐ ఆర్.దివాకర్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి 1వ తేదీ నుంచి 2028 సంవత్సరం ఆగస్టు 31వ తేదీ కాలపరిమితి వరకు 3 బార్లకు లైసెన్స్ మంజూరు చేస్తామన్నారు.మార్చి 2వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లలో దరఖాస్తుల రిజి స్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు.నాన్ రిఫండబుల్ ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించడం జరిగిందన్నారు.దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజుగా రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.మార్చి 4వ తేదీ ఉదయం 8 గంటలకు బాపట్ల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ హాలులో డ్రా తీసి లైసెన్స్‌దారులను నిర్ణయిస్తారని ఆయన చెప్పారు.ఒక వ్యక్తి ఎన్ని బార్లకైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు.పూర్తి వివరాల కోసం సెల్ ఫోన్‌లో (9440902476) సంప్రదించాలని సిఐ ఆర్.దివాకర్ కోరారు.

## ప్రజాసేవను ప్రాణంగా భావించిన వ్యక్తి ఎర్రన్నాయుడు





**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రజాసేవను ప్రాణంగా భావించిన మహోన్నత వ్యక్తి మాజీ కేంద్రమంత్రి దివంగత కింజారపు ఎర్రన్నాయుడని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మర్రి సాంబశివరావు, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు యడ్లపల్లి వాణి అన్నారు. సోమవారం దివంగత నేత కింజారపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి సిరస్మరణీయమన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం చూపడంలో ఆయన ప్రత్యేక శైలి ఉండేదని గుర్తుచేశారు. ఢిల్లీలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎర్రంనాయుడు గళం ముప్పారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి న్యాయం జరగాలని దృఢ సంకల్పంతో పోరాడారని చెప్పారు కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో ప్రజా సంక్షేమాన్ని ముస్నించుకొని నిర్ణయాలు తీసుకున్న నాయకుడని, యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు స్ఫూర్తినిచ్చిన మహానేత అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం అని, రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన కొద్దిమందిలో ఎర్రన్నాయుడు ఒకరని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంపాటు శ్రీకాకుళం ఎంపీగా పదవీ బాధ్యతలు చేపట్టి, కేంద్ర మంత్రిగా వ్యవహరించారని, మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారని గుర్తుచేశారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు తెలుగుదేశంలోనే వుండి ప్రజా సేవలోనే గడిపిన ఎర్రన్నాయుడి స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. నిత్య కృషీవలుడిగా పేరుపొందిన ఎర్రన్నాయుడ్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.

## పాలపర్రులో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెదనందిపాడు,ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :** పెదనందిపాడు మండలంలోని పాలపర్రు జి డి సి ఎం ఎస్ నందు గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి ఎం పద్మావతి సోమవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .రైతులందరూ నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా తేమశాతం 14 ఉండేటట్లు చూసుకొని, డి స్టోన్ చేసుకుని,రైతు సేవా కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకుని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం, ఎకరానికి 12 క్వింటాల్లు చొప్పున ఒకరైతు 40 క్వింటాలు దాకా అమ్ముకోవచ్చునని చెప్పారు. ఒకరైతు ఎన్ని క్వింటాలు అయినా, ఈ క్రాప్ ఆధారంగా జీడీసీఎంఎస్ కేంద్రాలలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం వద్ద సెనగలు ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర క్వింటాలు ఐదువేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలు ధర లభిస్తుందన్నారు. రైతులు



దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో శనగలు అమ్ముకోవాలన్నారు. కనుక రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. జి డి సి ఎం ఎస్ పాలపర్రు పరిధిలో అన్నవరం, ఉప్పలపాడు, పాలపర్రు రైతు సేవా కేంద్రాలు, పెదనందిపాడు కింద వరగాని, నాగులపాడు, పెదనందిపాడు, జి. జి. పాలెం, అబ్బినేనిగుంట పాలెం,కొప్పర్రు, అన్నపర్రు, పుసులూరు కింద రావిపాడు, గోగులమూడి రైతు సేవా కేంద్రా లలో శనగలు కొనుగోలు చేస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎం మార్క్‌ఫెడ్ టి.నర్సింహారెడ్డి, గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకు ఎన్.మోహన్ రావు . మండల వ్యవసాయ అధికారి, ఐ సుబ్రహ్మణ్యం , జీడీసీఎంఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## 25న టిఎంరావు పాఠశాల వ్యవస్థాపకుల సంస్మరణ దినోత్సవం

**భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన భట్టి ప్రోలులో గల తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో విద్యాసంస్థ వ్యవస్థాపకుల 82వ సంస్మరణ దినోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,పలువురు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేస్తామని ఆయన వివరించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**రేపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** పట్టణంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఝాన్సీలక్ష్మీభాయి జూనియర్ కళాశాల కేంద్రాలను సోమవారం రేపల్లె ఆర్డీవో ఎస్.రామలక్ష్మి పరిశీలించారు.విద్యార్థుల హాజరు శాతాన్ని గమనించారు.పరీక్ష నిర్వహణ గదులు,సిసి కెమెరాలు,మంచినీటి సదుపాయం,ఇతర సౌకర్యాల తీరు తెన్నులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.నిబంధనల ప్రకారం పరీక్షలను నిర్వహించాలని ఆర్డీవో రామలక్ష్మి ఆదేశించారు.ఇంటర్ విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు,పరీక్షా కేంద్రాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం : రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి

**రేపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రజల నుంచి తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి చెప్పారు.సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆరు అర్జీలు అందాయి.చెరుకుపల్లికి చెందిన బైసాని శ్రీనివాసరావు ఆరుంబాక రెవెన్యూ గ్రామంలో తనకు చెందిన భూమిని ఆన్‌లైన్ చేయవలసినదిగా అర్జీ అందజేశారు.రేపల్లె మండలంలోని పిరాట్లంక గ్రామానికి చెందిన బి.గురవయ్య పోటుమెరకలోని తన భూమికి సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని అర్జీ అందజేశారు.నిజాంపట్నం మండలంలోని గరువుపాలెంకు చెందిన జి.సుబ్రహ్మణ్యేశ్వరరావు తన స్థలంలో తన సోదరుడు మట్టి తవ్వకాలు జరుపగా అదేమని అడిగితే దౌర్జన్యానికి దిగుతున్నందున అతనిపై చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. నిజాంపట్నం మండలంలోని దిండికి చెందిన విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు తన చెరువులను లీజుకివ్వగా లీజుదారు కరెంటు మీటర్లు,ఇతర సామగ్రిని తీసుకువెళ్ళిపోయినందున ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ అందజేశారు.రేపల్లె మండలంలోని పెనుమూడికి చెందిన గురువిందపల్లి ప్రమోద్‌కుమార్ తన ఇంటి స్థలానికి సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని అర్జీ అందజేశారు.చెరుకుపల్లి మండలంలోని ఆరేపల్లిలో ఉన్న తన భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని ఎం.గుర్నాథం అర్జీ అందజేశారు.

# ఊపిరితిత్తులను ప్రభావితం చేసే క్షయ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

## -సూపరింటెండెంట్ పృథ్వీగణేష్





**రేపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఊపిరితిత్తులను ప్రభావితం చేసే క్షయ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొలసాని పృథ్వీగణేష్ స్పష్టం చేశారు.రేపల్లె టి.బి యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగిన టి.బి వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ క్షయ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.వారాల తరబడి దగ్గుతో బాధపడుతున్నా, కఫంలో రక్తం పడుతున్నా,రాత్రి సమయంలో మితిమీరిన చెమటలకు గురవుతున్నా,ఆకస్మికంగా బరువు తగ్గినా, ఆకలి మందగించి అలసట,ఛాతి నొప్పి వంటి సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన వివరించారు.మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ బాక్టీరియా వలన ఊపిరితిత్తులకు సోకే ప్రాణాంతకమైన వ్యాధిగా క్షయవ్యాధి ఉన్నందున సకాలంలో అవసరమైన యాంటీబయాటిక్ చికిత్సతో పూర్తిగా నయం చేసుకోవచ్చని డాక్టర్ పృథ్వీగణేష్ చెప్పారు.క్షయ సోకిన వ్యక్తి దగ్గినా తుమ్మినా మాట్లాడినప్పుడు గాలిలో విడుదలయ్యే సూక్ష్మ బిందువుల ద్వారా వ్యాధి వ్యాపిస్తుందని ఆయన తెలిపారు.సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్వాస తీసుకునేటప్పుడు,దగ్గుతున్నప్పుడు ఛాతిలో నొప్పి కలుగుతుందన్నారు.ఎముకలు,మూత్ర పిండాలు,మెదడు, కడుపు భాగంలో క్షయ వ్యాధి సోకితే నొప్పి,వాపు,జ్వరం లక్షణాలతో పాటు రాత్రి సమయంలో ఎక్కువగా చెమట ప్రభావం కనిపిస్తుంటుందని వివరించారు.2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గుతో బాధపడుతుంటే సమీప ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యుడిని సంప్రందించి కఫం,ఛాతీ ఎక్స్‌రే పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించుకోవాలి ్స ఉంటుందని

చెప్పారు.తెలికపాటి జ్వరం,తీవ్రమైన అలసట,బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే ఎట్టి పరిస్థితులలో అశ్రద్ధ చేయరాదని ఆయన సూచించారు. సూపర్‌వైజర్ జి.చక్రధర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు బిసిజి టీకా తీసుకోవాలన్నారు.స్వచ్ఛమైన గాలి,వెలుతురు ఉండే ప్రదేశంలో ఉంటూ దగ్గు ఉన్నప్పుడు మాస్క్ ధరించాలని సూచించారు. క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూ వ్యాధిని నయం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.రోగనిరోధక శక్తిని పెంచే పోషకాహారం తీసుకోవడం వలన క్షయ వ్యాధి తీవ్రత తగ్గుతుందని చక్రధర్ చెప్పారు.క్షయ నుండి రక్షణ కల్పించే బిసిజి టీకాను నవజాత శిశువులకు ఇప్పించాలన్నారు.ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగిస్తుంటే ఎటువంటి వ్యాధులు దరిచేరవని చెప్పారు.ప్రతి క్షయ రోగికి ప్రతి నెల పోషకాహారం కోసం రూ.1000 డిబిటి ద్వారా రోగి ఖాతాలో ప్రభుత్వం జమచేస్తున్నదని ఆయన తెలిపారు.ఏడు రోజులపాటు క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల ద్వారా ప్రజలలో క్షయ పట్ల అవగాహన పెంపొందించామని చెప్పారు.ప్రజలలో మంచి స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య ప్రమాణాల పరిరక్షణ,వ్యాధుల నిర్మూలనపై అవగాహనకు సంబంధించి ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రీమన్నారాయణ,డాక్టర్ జీవన్,టిబి,హెచ్ఐవి విభాగం ప్రతినిధి శ్రీధర్, ఎల్‌టి అన్నపూర్ణ తదితరులు రోగులకు తగిన సలహాలు,సూచనలిచ్చారు.అనంతరం క్షయ వ్యాధి నిర్మూలన కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో లెప్రసీ విభాగం డిపిఎంఒలు సారంగపాణి,పి.వెంకటేశ్వరరావు, హెచ్ఐవి,మలేరియా,వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 24,25 తేదీలలో అంగన్‌వాడీల రిలే దీక్షలు

**రేపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** పట్టణంలోని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 24,25 తేదీలలో రిలే దీక్షలు నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ



తెలిపారు.సోమవారం రిలే నిరాహార దీక్షలకు సంబంధించిన వినతిపత్రాన్ని కార్యాలయం సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ నిత్యావసర ధరలు పెరుగుతున్నా వేతనాలు పెరగడం లేదని ఆర్థిక ఇబ్బందులను ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.5 సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదన్నారు.అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని కూటమి ప్రభుత్వం హామీనిచ్చి 2 సంవత్సరాలవుతున్నా అమలుకు నోచుకోవడంలేదన్నారు.మార్చి 2వ తేదీ అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ సిఐటియు రేపల్లె ప్రాజెక్టు కార్యదర్శి నిర్మలజ్యోతి,నాయకులు ఎన్.కృష్ణకుమారి,డి.జ్యోతి,అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ను తరలిస్తున్న 3 లారీలు స్వాధీనం

**నిజాంపట్నం, ఫిబ్రవరి 23 , ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా మన్ను తరలిస్తున్న 3 లారీలను స్వాధీనం చేసుకున్నామని అడవులదీవి ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా మన్ను తరలిస్తే స్వాధీనం చేసుకోవాలని తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు దాడులు



నిర్వహించామన్నారు. అడవులదీవి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజుంలో అనుమతులు లేకుండా మన్ను తరలిస్తున్నారని గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు.

## సబ్ రిజిస్ట్రార్‌ను నియమించాలి

**భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** భ ట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పూర్తిస్థాయి అధికారి కొరత కారణంగా కక్షిదారులు ఇబ్బందులెదుర్కొంట న్నారు.భట్టి ప్రోలు కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన గంధం రాధాకృష్ణమూర్తి ఉద్యోగ విరమణ అనంతరం ఇన్‌ఛార్జిలను నియమిస్తున్నారు.ఇప్పటికే నలుగురైదుగురు ఇన్‌ఛార్జిలు మారారు.శాశ్వతంగా సబ్ రిజిస్ట్రార్‌ను నియమించడంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలేదని కక్షిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సిబ్బంది సమయపాలన పాటించనందున ఒక్కో రోజు మధ్యాహ్నం 12.30 గంటల వరకు కక్షిదారులు వేచిఉండాల్సి వస్తోంది.భట్టి ప్రోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై భట్టి ప్రోలు,చెరుకుపల్లి,నగరం,వేమూరు మండలాల్లోని పలువురు కక్షిదారులు ఆధారపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని పూర్తి బాధ్యతలు కలిగిన భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్‌ను నియమించాలని కక్షిదారులు కోరుతున్నారు.

## జాబ్ మేళాని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలి

**నగరం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** జాబ్ మేళని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక మెమోరియల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 22 ప్రముఖ కంపెనీలు 1450 పైగా ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఐటిఐ, టెన్త్ , ఇంటర్, డిగ్రీ, డిప్లమా ,ఇంజనీరింగ్, పీజీ ఎంటెక్ లేదా ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు కూడా జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలియజేశారు. జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డ్, సర్టిఫికెట్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని గురువారం ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు. మరింత సమాచారం కొరకు 9989287425, 9494609151 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే బూర్ల

**పెదనందిపాడు ఫిబ్రవరి 23 .(ప్రభాతవార్త) :** గ్రామాలను అభివృద్ధి పరచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు.ఏబీ పాలెం అడ్డ రోడ్డు నుండి వంగిపురం వరకు రహదారి అభివృద్ధికి సోమవారం ఎమ్మెల్యే రామాంజనేయులు పలువురు ప్రముఖులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ త్వరలో ఓల్డ్ మద్రాస్ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని, అంతేకాకుండా ప్రత్తిపాడు. పెదనందిపాడు మెయిన్ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.

**సైబర్ నేరగాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు.**

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వ్యవసాయం యంత్ర పరికరాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మిర్చి యార్డు డైరెక్టర్ డొక్కు మల్ల భాగ్య రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వందనా దేవి, మీడియా కోఆర్డినేటర్



గింజపల్లి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు మండలాల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరాం ప్రసాద్, కోడూరి రాంబాబు, సర్పంచుల సంఘ అధ్యక్షులు కల్లూరు శ్రీనివాసరావు, కూటమి నాయకులు కుర్రి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూలటానికి సిద్ధంగా ఉన్న రక్షిత ట్యాంకు

## - పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు



**ఎ కొండూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం కంభంపాడు జడ్పీ హైస్కూలు గ్రౌండ్‌లో ఉన్న రక్షిత మంచినీటి సరఫరా పథకానికి చెందిన ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి విద్యార్థుల గదులపై కూలటానికి సిద్ధంగా ఉంది. ఈ ట్యాంక్‌కు ఆనుకుని జాతీయ రహదారి-30 హైస్కూల్ కాంపౌండ్ వాల్ బైట బడ్డీకొట్లు పెట్టుకొని కొందరు చిరువ్యాపారులు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ శిథిల ట్యాంక్ ఒకవేళ కూలిపోతే విద్యార్థుల రూములపై గాని లేకపోతే బైట చిరు వ్యాపారుల బడ్డీ కొట్లపై పడే అవకాశాలు లేకపోలేదు. ఈ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకున్న వైనంపై గ్రామ పంచాయతీ అధికారులు కూల్చటానికి టెండర్ ప్రకటనలు ఇచ్చి దాటుతున్నా, ఆ ట్యాంక్‌ను కూల్చటానికి గుత్తేదారులు ముందుకు రాకపోవడం శోచనీయం ఈ ట్యాంక్ కూల్చే టెండర్‌కు ఇంకా ఎక్కువ మొత్తంలో గ్రాంట్ ప్రకటించాలని ప్రస్తుతం ప్రకటించిన టెండర్ గ్రాంట్ సరిపడదని గుత్తేదార్లు బావిస్తున్నారు. ఏదైమైనా ఈ ఓవర్‌హెడ్ ట్యాంకు కూలి విద్యార్థులపై గాని చిరువ్యాపారుల బడ్డీకొట్లపై పడక ముందే గ్రామ పంచాయతీ అధికారులు సత్వర చర్యలు తీసుకుని కొత్త ట్యాంక్ నిర్మించి రాబోయే ఎండాకాలంలో తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కురగల్లు లో భార్య భర్తల మధ్య గొడవ

## చికిత్స పొందుతూ భర్త మృతి



**మంగళగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కురగల్లు గ్రామంలో భార్యాభర్తల గొడవలో భర్త తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించిన ఘటన చోటుచేసుకుంది.మంగళగిరి రూరల్ సీఐ ఏవి బ్రహ్మయ్య తెలిపిన వివరాలు ప్రకారం.రాజధాని పనులను నిమిత్తం ఒక కంపెనీలో నెల క్రితం జాయిన్ అయిన భార్యాభర్తలైన వెంకటేశ్వర నాయక్, భార్య ప్రియాంక భాయ్ పనిలో చేరారు. ఆదివారం భార్యాభర్తలు ఇరువురు గొడవపడ్డారు.భర్త వెంకటేశ్వరావు నాయక్ ఆదివారం మద్యం సేవించి భార్య ప్రియాంక భాయ్ పై చేయి చేసుకోగ ఇద్దరి మధ్య గొడవ పెరగడంతో ఇద్దరు కొట్టుకోవడం జరిగిందని, భర్త వెంకటేశ్వర నాయక్ తలకు తీవ్ర గాయం అయిందని రూరల్ సీఐ బ్రహ్మయ్య తెలిపారు.గొడవ మధ్యలో భర్త వెంకటేశ్వర నాయక్ తలకు తీవ్రగాయం కావడంతో బాధితుని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం చికిత్స పొందుతూ వెంకటేశ్వరావు నాయక్ (30) మృతి చెందినట్లు సీఐ బ్రహ్మయ్య తెలియజేశారు. మంగళగిరి రూరల్ పోలీసులు మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల నిరసన

**మైలవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల ఉద్యోగులు కళ్ళకు గంతలు కట్టుకొని



నిరసన ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ 5 నుండి న్యాయమైన, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరు తూ ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులంతా సోమవారం నాడు కళ్ళకు గంతలు కట్టుకొని మైలవరం ప్రధాన వీధులలో నినాదాలతో కూడిన నిరసన ప్రదర్శన నిర్వహించారు. బోసు బొమ్మ సెంటర్లో మానవహారంగా ఏర్పడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు మైలవరం బ్రాంచ్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. గత 2 నెలలు నుండి సమస్యల పరిష్కారం కోసం వివిధ దశలలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని సహకార సంఘ ఉద్యోగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని అనేక ఉద్యోగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని అనేక సహకార సంఘాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళ పై దాడి చేసిన న్యాయవాదిని అరెస్టు చేయాలి

## ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మాదిగ డిమాండ్

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):** ఒంటరిగా ఇంట్లో ఉన్న దళిత(మాదిగ)మహిళపై దాడికి పాల్పడిన న్యాయవాది భాస్కరరావు ని



తక్షణమే అరెస్ట్ చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు(బ్రహ్మయ్య మాదిగ నాయకత్వం)డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే, తెనాలి పట్టణం ఐతానగర్, దిడ్ల వారి వీధి, ప్యాడిసన్ పేట లో పినపాటి శ్యామ్ నానా రావు, శారద వృద్ధ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి నివాస స్థలం క్రయ విక్రయాలకు సంబంధించి తెనాలి కోర్ట్ లో వివాదం నేపథ్యంలో బాదితుల పక్షాన గోడవర్తి భాస్కరరావు వైరి వర్గాలతో కుమ్మక్కు అయ్యి వారికి అనుకులంగా డి ఇప్పించాడు.అతను చేసిన మోసానికి వ్యతిరేకంగా తెనాలి బార్ కౌన్సిల్ లో బాదితులు ఫిర్యాదు చేశారు.దీనితో,కక్ష కట్టిన లాయర్ భాస్కర్ రావు బాదిత దళిత ( మాదిగ )మహిళ ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై భౌతికంగా తీవ్రంగా దాడి చేసి కులం పేరుతో దుర్భాషలాడి గొంతునులిమి చంపబోయినాడు.ఈఘటన పై ఏమ్మార్పిస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ సహాయంతో ఫిర్యాదు చేయగా,న్యాయవాది భాస్కర్ రావు పై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధకచట్టం కింద కేసు నమోదు అయినది.దీనిపై తెనాలి డీస్పీ సీఐ బృందం బాదితురాలి నివాసానికి వచ్చి స్టేట్మెంట్ రికార్డు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బాదితురాలు శారద మాట్లాడుతూ, లాయర్ భాస్కర్ రావు నుండి తనకు తన కుటుంబానికి రక్షణ కల్పించాలని వేడుకున్నది. ఏమార్పిస్ జిల్లా అధ్యక్షుడు కిన్నెర నాగరాజు మాదిగ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ (బ్రహ్మయ్య మాదిగ నాయకత్వం) మాట్లాడుతూ, లాయర్ భాస్కర్ రావును వెంటనే అరెస్ట్ చేయాలని బార్ కౌన్సిల్ నుండి డిబార్ చేయాలని డిమాండ్ చేశారు.

# మాజీ కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు

**తిరువూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏపీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ మరియు తెదేపా నేతలు



ఈ సందర్భంగా తెదేపా నేతలు శావల దేవదత్ తాళ్లూరి రామారావు కందిమళ్ళ శేషగిరిరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు అందరి వాడంటూ దివంగత తెదేపా నేత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సేవలను కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన కొద్దిమందిలో ఎర్రన్నాయుడు సుదీర్ఘ కాలంపాటు శ్రీకాకుళం ఎంపీగా పదవీ బాధ్యతలు చేపట్టి కేంద్ర మంత్రిగా వ్యవహరించారని మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారని, రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు తెలుగుదేశంలోనే వుండి ప్రజా సేవలోనే గడిపిన ఎర్రన్నాయుడు స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. నిత్య కృషీవలుడిగా పేరుపొందిన ఎర్రన్నాయుడిని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు దేవాలయాల చైర్మన్లు పాల్గొన్నారు.

# శాంతిచిహ్నం ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):** రోటరీ ఇంటర్నేషనల్ శాంతి నిర్మాణం మరియు సంఘర్షణ నివారణను తమ ప్రధాన లక్ష్యాలలో



ఒకటిగా చేపట్టి ప్రపంచవ్యాప్తంగా ఘర్షణల మూల కారణాలను పరిష్కరించటానికి సేవలు అందిస్తుందని రోటరీ డిస్టిక్ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ వివరించారు.సోమవారం స్థానిక నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హైస్కూల్ నందు మానవ శాంతి చిహ్నం ఆకృతిని స్కూలు విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించి ప్రపంచ శాంతి కోసం తమ వంతు పాత్రను నిర్వహించారు.శాంతి నిర్మాణం మరియు సంఘర్షణ నివారణలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,రోటరీ పీస్ ఫెలోషిప్లు శాంతి కేంద్రాల ద్వారా విద్యను స్థానిక ప్రాజెక్టుల ద్వారా సామరస్యాన్ని పెంపొందిస్తూ పేదరికం వివక్ష మరియు వనరుల అసమానతలను తొలగించడం ద్వారా సుస్థిర శాంతికి కృషి చేస్తుందని, వనరుల పంపిణీలో లోపాలు వంటి ఘర్షణలకు దారి తీసే పరిస్థితులను తగ్గించడానికి రోటరీ సభ్యులు ప్రాజెక్టులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజి బాబు (ప్రసాద్)మాట్లాడుతూ శాంతి అంటే కేవలం యుద్ధం లేకపోవడం కాదని అది సామాజిక న్యాయం విద్య ఆరోగ్యకరమైన పర్యావరణం మరియు కమ్యూనిటీల మధ్య సద్భావన పెంపొందించడం అని రోటరీ నమ్ముతున్నట్లు వివరించారు. తొలుత చెంచు రామానాయుడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మానవ శాంతి చిహ్నం ఆకృతిని మరియు పీస్ అనే శాంతి పదాన్ని భంగిమలతో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ బెల్లంకొండ వెంకట్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం 121 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న రోటరీని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ పాఠశాల హెచ్ఎం కరీముల్లా,ఇన్చార్జి హెచ్ఎం రుద్ర సంపూర్ణల సహకారంతో రోటరీ వార్షికోత్సవాన్ని నిర్వహించారు.పీస్ బిల్డింగ్ అండ్ కాంప్లెక్స్ ప్రివెన్షన్ మంత్ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ పర్యవేక్షించారు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు క్లబ్ సభ్యులు,ఇంట్రాక్ట్ క్లబ్ సభ్యులు,ప్రభృతులు పాల్గొన్నారు.

# 3గ్గురు ముద్దాయిలకు జైలు శిక్ష

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** ఉద్యోగం పేరుతో ఓ వ్యక్తిని 40లక్షలు మోసగించిన ముగ్గురు నిందితులకు న్యాయస్థానం మూడు సంవత్సరాల జైలు శిక్ష,ఒక్కొక్కరికి10వేలు జరిమానా విధించింది. తాడేపల్లి మండలం, తాడేపల్లి గ్రామానికి చెందిన దొంతిరెడ్డి అనుదీప్ మునిసిపల్ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.అదే ప్రాంతానికి చెందిన నిందుతులైనా బసిరెడ్డి, దేవిరెడ్డి తిరుపతి రెడ్డి, దిన్నె ప్రవల్లికలు కస్టమ్స్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని తమ నకిలీ ఐడి కార్డులు చూపించి దొంతిరెడ్డి అనుదీప్ ను నమ్మబలికించారు.అతని వద్ద నుండి 40 లక్షలు తీసుకుని పరారయ్యారు. ఈ విషయమై అనుదీప్ తాడేపల్లి పోలీసు స్టేషన్ లో 2019లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్ఐ ఆర్ నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు మంగళగిరిలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ కొనసాగింది.విచారణ ముగిసిన తరువాత న్యాయమూర్తి ఎం. ప్రసన్న లక్ష్మీ సోమవారం తీర్పు వెలువరించారు. దర్యాప్తు అధికారి ఎస్ఐ ఆర్ నారాయణ, ప్రభుత్వ న్యాయవాది కె శివలీల,కోర్టు కానిస్టేబుల్ పి.గిరి,కోర్టు లైజన్ ఇన్స్పెక్టర్ కె ప్రభాకర్ రావు లకు కేసులో బాధ్యత నిర్వర్తించినందుకు ప్రశంసలు వెలువత్తాయి.ఎస్పీ వకుల్ జిందాల్ అదేశాలు మేరకు పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా కేసును ముందుకు తీసుకెలాటంలో సహకరించినదుకు ఎస్పీ అభినందించారు.

# ఘనంగాఎర్రన్నాయుడు జయంతి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ సిక్కోల సింహం కేంద్ర మాజీ మంత్రి కింజరపు ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఫైజాన్ ఆధ్వర్యంలో సూఫీ సేవాసదన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఫైజాన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎర్రన్నాయుడు చేసిన సేవలు మరువలేమని ఎర్రన్నాయుడు చిత్రపటానికి ఫైజాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులులర్పించారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ పట్టాను అందుకున్న యామిని విశ్వనాథపల్లి

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కృషి,పట్టుదలతో తన కూతురు యామిని విశ్వనాథపల్లి డాక్టరేట్ పూర్తి చేసిందని తండ్రి విపిఎస్ఎన్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. తన కూతురు చిన్ననాటి




నుండి డాక్టరు అవ్వాలని కోరికతో ఉన్నత పాఠశాల ఎస్.టి. జోసెఫ్స్ (ఈ. ఎం.ఎస్) నుండి పట్టుదలతో చదివి 9.7 మార్కులు సాధించిందని, నీట్‌లో బోటని లెక్చరర్ అబ్బుల్ సుబాని (లేట్) పోత్సాహంతో మంచి ఉత్తర్ణత సాంధించిందన్నారు. కొనసీమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (కిమ్స్) అమలాపురంలో డాక్టరెట్ చేసి డీన్ డాక్టర్ ఆనందాచారి, డాక్టర్ వరదా చేతులు మీదుగా పట్టాను తీస్కొని తల్లి కనకదుర్గ ఆశీస్సులు అందుకుందన్నారు.

# పిజిఆర్ఎస్‌కు ఐదు అర్జీలు

**పొన్నూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు వివిధ సమస్యలకు సంబంధించి ఐదు అర్జీలు అందినట్లు ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు



తెలిపారు. అందులో విద్యుత్‌శాఖకు సంబంధించి ఒక అర్జీ, కార్మికశాఖకు సంబంధించి ఒక అర్జీ, రెవెన్యూకు సంబంధించి మూడు అర్జీలు అందినట్లు చెప్పారు. వీటిని పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపినట్లు తెలియజేశారు. ప్రతి సోమవారం జరిగే ఈ కార యక్రమంలో ప్రజలు అర్జీలను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పేరాల దుర్గారావు, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థికి అయోడిన్ పరీక్షలు

**చెరుకుపల్లి,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పాఠశాలలోని ప్రతి ఒక్క విద్యార్థిని ,విద్యార్థికి అయోడిన్ వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సాలేహా జుబేద అన్నారు. అయోడిన్ డి ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కావూరు



గ్రామంలోని పాఠశాలలోని 90 మంది విద్యార్థిని ,విద్యార్థులకు అయోడిన్ శాంపిల్స్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుత విద్యార్థి దశలో అయోడిన్ లోపం ఉండకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థికి వైద్య పరీక్ష చేసి అయోడిన్ లోపం లేకుండా వారికి తగిన మందులు అందజేయనున్నట్లు మరోవైద్యాధికారి సమద్ తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వాణి, హెచ్ వి రాజకుమారి ,హెచ్ఎస్ శ్రీనివాసరావు, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి ,ఆశ వర్కర్లు, పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా సంతు గాడ్గే బాబా విగ్రహావిష్కరణ

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అమరావతి వాకర్స్ క్లబ్ గులాబీ తోట 27 డివిజన్‌లో స్వచ్ఛభారత్ పితామహుడు అంబేద్కర్, గాంధీ జి సమకాలికుడు, ఘనంగా సంతు గాడ్గే బాబా విగ్రహావిష్కరణ నిర్వహించారు కార్యక్రమంలో సమరసత వేదిక అధ్యక్షులు, రామకృష్ణ మిషన్ సభ్యులు



మరియు హిందూ బంధువులు, స్థానిక కార్పొరేటర్ కొండాయిగుంట మల్లేశ్వరి బలరాం, నిర్వాహకులు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులుకొండపల్లి తిరుపతిరావు ( చిన్ని )అమరావతి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బండారు కొండ, వాకర్స్ జిల్లా పై ఆర్ ఓ కొండాయ గుంట రాముర,వల్లూరి మధుసూదన్ రావు, వెంకటేశ్వరరావు, శేషగిరిరావు, కొండపల్లి అవినాష్ అభిషేక్ ,బత్తిన హరి, మహానంద కుమార్, దాచేపల్లి ప్రదీప్, శివప్రసాద్ , జిల్లెళ్ళ శ్రీరాములు,వీరస్వామి, శ్రీనివాస్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ సాధించిచే వరకు పోరాటం

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎస్టీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ 28 వ తేదివరకు కొనసాగనున్న దీక్షలు,...వెల్లడి,... యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ మరియు ఎస్టీ వర్గీకరణ చేసేవరకు



పోరాటం చేస్తామని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య అన్నారు. విజయవాడలోని ధర్నాచౌక్ లో సోమవారం ప్రారంభమైన రిలేనిరాహార దీక్షలో ఆయన యానాది మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 10 లక్షల మంది యానాదులకు ఎస్టీ వర్గీకరణ కూడా చేసి ఉద్యోగ మరియు రిజర్వేషన్ పరంగా న్యాయం చేయాలన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల బ్రహ్మయ్య,గుంటూరు జిల్లా చైర్మన్ పొట్లూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు...

# సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**పొన్నూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అనేక మౌళిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో ఎంపి నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా వెనుకపడ్డాయన్నారు. గత పాలకులు అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు.



కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పన బాపనయ్య, మాదల వెంకటేశ్వరరావు, గణిపిశెట్టి రామకృష్ణ, బిజెపి నాయకుడు పూల సుబ్రహ్మణ్యం, తదితరులున్నారు.

# మార్కెట్లోకి కొత్త హార్పిక్ బాత్రూం అల్ట్రా క్లీనర్

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మార్కెట్లోకి తమ అత్యంత ఆధునిక బాత్రూం క్లీనింగ్ ఆవిష్కరణ కొత్త హార్పిక్ బాత్రూం అల్ట్రా క్లీనర్‌ను ఆవిష్కరించామని రెకిట్ హైజీన్ దక్షిణాసియా మార్కెటింగ్ డైరెక్టర్ గౌతమ్ రిషి పేర్కొన్నారు. బాలీవుడ్ నిర్మాత రోహిత్ షెట్టీ బ్రాండ్ అంబాడిసడర్ గా వ్యవహరించే ఈ అల్ట్రాక్లీనర్ అత్యంత ప్రబలంగా ఉండే బాత్రూం మరకలు, కఠినమైన మరకలను తొలగిస్తుందన్నారు. చదానికి ఈ ఉత్పత్తి రూపొందించామన్నారు.

# కోల్గేట్ టోటల్ ప్రచారకర్తగా రాహుల్ ద్రవిడ్

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** నోటి సంరక్షణ కోసం పనిచేసే కోల్గేట్ టోటల్ కు ప్రచారకర్తగా రాహుల్ ద్రవిడ్ వుంటారని కోల్గేట్‌పామోలివ్ (ఇండియా) లిమిటెడ్ ప్రతినిధులు తెలిపారు. మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడానికి శారీరక దృఢత్వంతో పాటు నోటి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని రాహుల్ ద్రవిడ్ చెపుతారన్నారు.

# ప్రయాణిస్తున్నప్పుడు నోటి పరిశుభ్రతను ఎలా కాపాడుకోవాలి

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** డా సోనియా దత్తా, లీడీఓ, శ్రీదీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ ప్రకారం, 40 శాతం కంటే ఎక్కువ మంది ప్రయాణాల్లో రోజుకొక్కసారైనా పళ్ళు తోముకోరని, విమానాలలో నిర్జలీకరణం లాలాజల ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తుందని, ఇది నోటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని తమ పరిశోధనలో తేలిందని తెలిపారు. డాబర్ రెడ్ పేస్ట్ ప్రయాణాల్లో నోటి సంరక్షణ అందిస్తుందన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త పులిపాటి గుండెపోటుతో మృతి



**ఎ కొండూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పులిపాటి వెంకట సుబ్బారావు-70 సోమవారం ఉదయం స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు. పులిపాటి వెంకట సుబ్బారావు అకాల మృతిపట్ల ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాళ్ల చిన సత్యంబాబు, ఎ కొండూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారా సురేష్ వాణిజ్య విభాగం జిల్లా నాయకుడు దారా బుజ్జి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వెంకట సుబ్బారావు మృతిపట్ల గ్రామంలోని వ్యాపార సంస్థలను వ్యాపారస్తులు స్వచ్ఛందంగా మూసి హర్తాళ్ పాటించారు. వెంకట సుబ్బారావుకు బార్య ఇద్దరు సంతానం గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.

# శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** శ్రీసత్య సాయి సేవా సమితి గుంటూరు ఆద్వర్యం లో శ్రీ సత్య సాయి భజన మండలి ఏ టి అగ్రహారం వారు శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకలు కొనసాగిస్తూ 8 ఆలయాల లో నగర సంకీర్తన మరియు భజన చేసి 9 వ ఆలయం గుంటూరు సంపత్ నగర్ లో కొలువై వున్న శ్రీ రామ నామ క్షేత్రం నందు ఉదయం 7 గంటల నుండి నామ సంకీర్తన తో ఆలయం చుట్టూ ప్రదక్షి ణలు, శ్రీ సత్య సాయి ఎడ్యుకేషన్ సర్వీస్ అండ్ సొసైటీ మెంబర్ కోవెల మూడి లక్ష్మీ మ్మ అపర్ణ చేత జ్యోతి ప్రజ్వలన మరియు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభం కావించ బడింది.. రామ నామ క్షేత్రం లో సేవ చేస్తున్న సిబ్బందికి నెల కు సరిపడా నిత్య అవసర సరకులు అందచేయటం జరిగినది.. 600 మంది భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఏ.టి అగ్రహారం భజన మండలి కన్వీనర్ డా పి. ఎల్ నరసింహా రావు , ఆర్.అగ్రహారం భజన మండలి కన్వీనర్ మహంకాళి శ్రీనివాస మరియు సమితి కన్వీనర్ రామ కృష్ణ , మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో కన్నుల పండువగా ప్రారంభమైన

# శ్రీజనార్ధనస్వామి బ్రహ్మోత్సవాలు

**కొల్లిపర,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు.స్వామివార్లకు తులసీదళాలతో





విశేష అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు.దివ్యరథోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది.గ్రామ పురవీధులలో స్వామివారిని ఊరేగిస్తుంటే మహిళలు హారతులు పట్టారు.పసుపు, కుంకుమ,గాజులను అమ్మవారికి సమర్పించారు.భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు.ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది.కల్వకొల్లు వీరభద్రేశ్వరశర్మ-సీతామమాలక్ష్మీ,కొల్లిపర కుటుంబరావు శర్మ-కమలాంబ,చిలుకూరి వెంకటేశ్వశర్మ-శారదా భవాని దంపతులు,సీతారామాచార్యులు- వసుంధర, నాగరాజుశర్మ-గీత దంపతులు స్వామి వారికి వివిధ అభిషేకాలు నిర్వహించారు.స్వామివారికి విష్వక్సేన,పుణ్యాహవచన వంటి పూజలు చేసిన అనంతరం స్వామి వారిని పెండ్లి కుమారుదుని చేసి ప్రత్యేక అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు మంత్ర పుష్పంతో పాటు తీర్ధ ప్రసాదాలు అందజేసారు.కార్యక్రమాల్లో భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు మద్దతుగా సిఐటీయు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి23(ప్రభాతవార్త):** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో,అంగన్వాడీ వర్కర్స్ కి కనీస వేతనం నెలకు రూ 26 వేలు ఇవ్వాలని,ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని,మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరుతూ బడ్జెట్ లో అందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరుతూ రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.సోమవారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం సమీపంలోని,వినాయకుడి విగ్రహం వద్ద నిర్వాహించిన రిలే నిరాహరదీక్షలో సీఐటీయూ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే.బాబూప్రసాద్ దీక్షను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం తాను




ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు పాలన యంత్రాంగంతో సత్సంబంధం కలిగిఉండాలని,అప్పుడే ప్రభుత్వ పథకాలు అమలు సక్రమంగా వుంటుందని, పరిపాలన సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వంకు ఉద్యోగులకు అంతరం ఏర్పడితే పాలన కుంటు పడుతుందన్నారు.ఐసిడిఎస్ పథకం అత్యంత కీలకమైనదని,ఆశాఖలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల సమస్యలపట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని,వారి కనీస అవసరాలు కూడా గుర్తించడం లేదని,ప్రభుత్వ భాద్యతను గుర్తు చేయు టకు,అంశాల వారి కార్యక్రమం చేపట్టామన్నారు.అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఏవఎన్ కుమారి మాట్లాడుతూ,గతంలో తాము సమ్మె చేసినప్పుడు మా కోర్కెలు న్యాయమైనవని, సమంజసమని చెప్పినమాట మర్చిపోవటం జరిగిందని, వేతనాలు పెంచుట, ప్రమోషన్లు,సెంటర్లు నిర్వహణకు సరిపోను నిధులు కేటాయించాలని కోరుతూ ఈ దీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ తెనాలి డివిజన్ నాయకులు షేక్.హుస్సేన్ వలి, తెనాలి ప్రాజెక్టు అంగన్వాడీ యూనియన్ అద్యక్ష కార్యదర్శులు పి.విజయలక్ష్మి,ఎలిజబెత్ రాణి, శివ పార్వతి, నందకుమారి ,వై .సామ్రాజ్యం,సూర్య కుమారి,ప్రమీల, రాజకుమారి, పుష్ప,రజనీ, శాంతికుమారి,రత్నకుమారి సుధావాణి,పేరమ్మ, హైమవతి, నాగమల్లేశ్వరి, భవాని,వెంకటమ్మ,ప్రమీల కుమారి సుజాత,కిరణ్ కుమారి అరుణ, తిరుపతమ్మ, జె.సుజాత,శివ పార్వతి,శివ కళ తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:కొల్లిపర మండలంలోని బొమ్మువానిపాలెంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు,సర్పంచ్ భర్త కొల్లి శివరామిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి శివరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.అనంతరం కొల్లిపరకు చెందిన గుదిబండి వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కంచర్ల అమృతరాజు,జిల్లా కార్యదర్శి బొంతు చంద్రిక,ఆళ్ళ సురేష్‌రెడ్డి, భీమవరపు లంకకోటిరెడ్డి,వుయ్యూరు శ్రీనివాసరెడ్డి,షేక్ రఫీ,ఆరిమండ వెంకటరెడ్డి,వల్లభాపురం బసవయ్య,రాజేంద్రప్రసాద్, పోలేష్,దొంతగాని రవిశ్రీను,పాలడుగు జోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):** ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పిజీఆర్ఎస్) కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ పాల్గొని అర్జీలు స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత



విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా పంపించడం జరిగిందన్నారు.స్వీకరించిన

**అర్జీల వివరాలు:** తెనాలి బురిపాలం రోడ్డు,4వ వార్డు నందు రోడ్డు సౌకర్యం మరియు కాలువల నిర్మాణం చేపట్టవలెనని వచ్చిన ఫిర్యాదు,14వ వార్డు నందు మెయిన్ రోడ్డు వద్ద గల మెడికల్ షాప్ సమీపంలో ఉన్న చెట్టును తొలగించవలెనని వచ్చిన ఫిర్యాదు మరియు చెంచుపేట 27వ వార్డు నందు గల కైలాస్ భవన్ రోడ్డు పేరును మార్పు చేయవలెనని కోరుతూ సమర్పించిన వినతి పత్రం.ఈ సందర్భంగా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## న్యాయవాది పై దాడిచేసిన సిఐను అరెస్టు చేయాలి

**తెనాలి టౌన్, ఫిబ్రవరి23,(ప్రభాతవార్త):** న్యాయవాదిపై దాడికి పాల్పడిన సిఐ ని అరెస్ట్ చేయాలని కోరుతూ, తెనాలి బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్



చేశారు.సోమవారం కర్నూల్ బార్ అసోసియేషన్ కి చెందిన న్యాయవాది ఎం.పవన్ కుమార్ పై దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టిన కర్నూల్ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విక్రమ సింహ ను తక్షణమే అరెస్ట్ చేయాలని, న్యాయవాదులపై భౌతిక దాడులు జరగకుండా న్యాయవాద రక్షణచట్టం తేవాలని వారు న్యాయస్థానం ఎదుట ఆందోళన నిర్వహించారు. జరిగిన సంఘటనను వివరిస్తూ, సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల సమయమప్పుడు ఒక కేసు విషయమై తన క్లయింట్ అయిన జానకిరామ్ ను గంజాయి కేసులో అరెస్ట్ చేసి స్టేషన్లో పెట్టారని, ముద్దాయి తల్లితండ్రులు అడ్వకేట్ ఎం.పవన్ కుమార్ ను కోరగా,పవన్ కుమార్ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి సిఐ విక్రమ్ సింహ ను అతని ఛాంబర్ లో వెళ్లి కలవగా, అక్కడ పవన్ కుమార్ తో పరుశ పదజాలం తో దూసిస్తూ" అరేయ్ లంజకొడక మళ్ళీ వచ్చావా కొడకా,నీవు ఇంతకు ముందు క్రైమ్ no 389/2025 లో తి8 మరియు తి9 కు ముందస్తు బెయిల్ ఎందుకువేశావు,నిన్ను ముద్దాయిల ను నాకు పట్టించమని నీకు చెప్పాను కదా,అయినా నీవు మాకు సహకరించలేదు,ఇంకా నీవు నీ బెయిల్ పిటిషన్ లో తి9 రూతుబాయి,పోలీస్ వారి మైన మేము రిమాండ్ చేసిన గంగా జమున వేరు వేరు అని ఎందుకు రాసావు,కోర్టు వారికి ఎందుకు నిజాలు తెలియ చేసావు,నీకు అంత గుద్దలో పొగురా కొడకా అని నన్ను దూసిస్తూ,మీ అడ్వకేట్స్ వల్ల మా పోలీస్ లకు ఎటువంటి ఆదాయం లేదు,ఏదైనా ఉంటే కోర్టులో చూసుకోపో అని చెప్పగా,అడ్వకేట్ అక్కడి నుండి వెళుతుంటే అక్కడే ఉన్న క్రైమ్ పార్టీ పోలీస్ అయిన మురళి ని డోర్ లాక్ చెయ్యమని విక్రమ సింహ చెప్పగా, వెంటనే అతను డోర్ లాక్ చేసాడు,ఇంతలో సిఐ విక్రమ్ సింహ తన షర్ట్ పట్టుకుని ముఖంపై పిడి గుద్దులు గుద్దుతు,తన తలను గోడకువేసి బలంగా కొట్టి, ఇంకా అడ్వకేట్ తో తన కాళ్ళను మొక్కించుకుని, మధ్యాహ్నం 2:20కి స్టేషన్ నుండి బయటకు పంపించేసాడు.ఇలా ఒక న్యాయవాది పై చేయి చేసుకోవటం మొత్తం న్యాయవాదులపై దాడి జరిగిన దానితో సమానమని, కావున న్యాయవాద సోదరులారా ! రేపు నీకు కూడా ఇదే ఆపద రావొచ్చు కావున మేలుకో అని న్యాయవాద సంఘం పిలుపు నిచ్చింది.

## విద్యార్థుల సమక్షంలో రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవ వేడుకలు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి23(ప్రభాతవార్త):**రోటరీ ఇంటర్నేషనల్ వార్షికోత్సవం విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు.సోమవారం రూరల్ గ్రామం పెదరావురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ప్రతి యేటా ఫిబ్రవరి 23న రోటరీ ఇంటర్నేషనల్ 121వ వార్షికోత్సవం జరుపుకుంటుంది.ఈ సందర్భంగా రోటరీక్లబ్ సభ్యులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదరావూరు ఇంటరాక్ట్ క్లబ్



సభ్యులు రోటరీ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ సర్వీస్ అబౌవ్ సెల్ఫ్ నినాదంతో ప్రపంచానికి ఆశాదీపంగా నిలుస్తున్న రోటరీ అంతర్జాతీయ కుటుంబానికి 121వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,1905 నుండి నేటి వరకు మానవత దృక్పథంతో కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న రోటరీకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పోలియో రహిత ప్రపంచం నుండి స్వచ్ఛమైన నీటి సరఫరా వరకు రోటరీ సేవలు చిరస్మరణీయం 121 ఏళ్ల ఘన కీర్తికి నమస్సుమాంజలి తెలుపుతూ సమాజ సేవలో రోటరీ క్లబ్ సభ్యుల అంకితభావానికి నాయకత్వానికి వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. 121వ ఏట మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి ప్రసాద్ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు పెదరావూరు ఉన్నత పాఠశాల ఇంటర్నెట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్...ఆస్తిపన్ను బాదుడుకు అంతూ పొంతూ లేని స్థితి

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ ఇళ్లు,వ్యాపార సంస్థలు ఉన్నవారు వారి ఆస్తిపన్నులు చెల్లించాలంటే బెంబేలెత్తిపోతున్నారని ఆస్తి పన్ను బాదుడు,వడ్డీ వసూలు కు అంతు పొంతూ లేకుండా పోతుందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.పన్ను చెల్లించడానికి కౌంటర్‌కి వచ్చినవాళ్ళు డబ్బు చాలక సగం మంది తిరిగి ఇంటికి వెళ్ళి పెంచిన మొత్తం తెచ్చుకోవలసి వస్తుందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.క్రమం తప్పకుండా ఆస్తి పన్ను చెల్లించే వారికి కూడా రూ.100కి నెలకు రూ.2ల చొప్పున వడ్డీ విధిస్తూ గోళ్ళూడగొట్టి వసూలుచేస్తున్న మున్సిపల్ అధికారుల,పాలకుల తీరుని ఆస్థి పన్ను చెల్లింపుదారులు నిరసిస్తున్నారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి : ఏపి ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ

**తాడేపల్లి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ అన్నారు.సోమవారం స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్‌యు లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా సమ్మిట్‌కు ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.కెఎల్ ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు డాక్టర్ కె.రూత్ రమ్య చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు.ఏపి ప్రభుత్వ సలహాదారు సీతా శర్మ మాట్లాడుతూ మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తాను పియానో నేర్చుకోవడానికి విద్యను నిర్లక్ష్యం చేయడం వల్ల ఎదురైన పరిస్థితులను వివరించారు.ఆ తర్వాత విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి దాన్ని పూర్తి చేసిన విధానాన్ని తెలియజేశారు.రమేష్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ మమత రాయపాటి మాట్లాడుతూ మహిళలు శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండడంతోపాటు సామాజికంగా ఉన్నతంగా ఉండాలని తెలిపారు.వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే తమ వర్సిటీ ముఖ్యఉద్దేశ్యమన్నారు.విద్యార్థినులైన,మహిళా అధ్యాపకులైన పురుషులతో సమానంగా పోటీ పడాలన్నదే తమ ఉద్దేశ్యమని వర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత అన్నారు.కార్యక్రమంలో వర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ,కార్యదర్శి కోనేరు శివకాంచనలత,కోనేరు నిఖిల,వైస్



చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకటరామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్,చైర్ పర్సన్లు డాక్టర్ కె.రూత్ రమ్య,డాక్టర్ కెసిహెచ్ శ్రీకావ్య,డాక్టర్ గోవర్ధిని,కన్వీనర్లు హరిత,ప్రియ,ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కో కన్వీనర్ డాక్టర్ కె.సోనీ,డాక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ అమెండమెంట్ యాక్టు తేవాలి

### -బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్

**పొన్నూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** న్యాయ వాదులపై జరుగుతున్న అక్రమదాడుల నిరోధానికి ప్రత్యేకంగా



అడ్వకేట్స్ అమెండమెంట్ యాక్టు తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ డిమాండ్ చేశారు. కర్నూల్ బార్ అసోసియేషన్ న్యాయవాది పవన్‌కుమార్‌ను నాల్గవ పట్టణం స్టేషన్ ఇన్స్పెక్టర్ కొట్టి, అసభ్యపదజాలంతో ధూషించడాన్ని ఖండిస్తూ సోమవారం న్యాయవాదులందరూ కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇన్స్పెక్టర్ ఒక అధికారిగా ప్రవర్తించలేదని, ఓ వీధి రౌడీగా ప్రవర్తించారని, ఇది సరైన విధానం కాదన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి ఇన్స్పెక్టర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయాలని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మల్లెల ఈరేసు, గండు శ్రీనివాసరావు, నక్కా కృష్ణ, మునిపల్లె సాయి, న్యాయవాది గుస్తాల సంఘం నాయకులు రామారావు, బిళ్ళా హేమంతకుమార్, శ్రీను తదితరులున్నారు.

## గోనేపల్లి అకాల మరణం పార్టీకి తీరనిలోటు

### -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు గోనెపల్లి వెంకటేష్ అకాల మరణం పార్టీకి తీరని లోటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళ పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకొన్న అంబటి మురళీకృష్ణ హుటాహుటిన మామిళ్ళపల్లి వచ్చి వెంకటేష్



మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ వెంకటేష్ చాలా చురుగ్గా పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, షేక్ నాజర్, చింతలపూడి మురళీకృష్ణ,షేక్ మౌలాలి, అక్కిరెడ్డి, గౌస్‌బాషా, లంకపోతు పిచ్చిరెడ్డి, నాగరాజు తదితరులున్నారు.

## ఘనంగా స్వర్గీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కా జయంతి

**పొన్నూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్వర్గీయ జక్కా శ్రీనివాస్ 59వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు. కసుకర్రు గ్రామసర్పంచిగా పనిచేసి గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. 2019అసెంబ్లీ



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన జక్కా శ్రీనివాస్ అంటే ఎరుగనివారుండరన్నారు. ఈ కార్యక్రమంలో చక్కా శ్రీనివాసరావు, ఆకుల శివయ్య, ఆకుల వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, షేక్ కరీముల్లా, ఏమినేని బ్రహ్మం, వడ్రాణం కోటేశ్వరరావు, తుమ్మల ప్రశాంతరాజు, కె.వెంకటేశ్వరరావు, అజమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి రహీంసాహెబ్‌కు పురస్కారం

**పొన్నూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** ఆదిలీలా ఫౌండేషన్, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో గుంటూరులోని జెకెసి కళాశాల రోడ్డులోని దాక్షిణ్యఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసి కండక్టర్ రహీంసాహెబ్‌కు పురస్కారాన్ని అందజేశారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో



పాల్గొన్న రహీంసాహెబ్ మాతృభాష మన తెలుగు అనే కవితను గానం చేసి ఆహుతులను రంజింపచేశారు. తెలుగు భాషలో ఉత్తమ ప్రతిభ కనబరచిన రహీంసాహెబ్‌కు ఫౌండేషన్ అధ్యక్షుడు ఆదినారాయణ, ఘంటసాల అవధాని రహంతుల్లా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రహీంసాహెబ్‌ను తోటి ఉద్యోగులు, పుర ప్రముఖులు అభినందించారు.

## కార్మిక సంక్షేమ బోర్డు విధిగా పనిచేయాలి

### -ఏఐటియుసి నాయకులు

**పొన్నూరు, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు విధిగా పనిచేయాలని, పెండింగ్‌లో ఉన్న 46వేల క్లెయిములను వెంటనే పరిష్కరించాలని




డిమాండ్ చేస్తూ ఎఐటీయుసి నాయకులు, కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు.తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆరేటి రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న రూ.16వందల కోట్ల నిధిని గత ప్రభుత్వం వేరే పనులకు ఉపయోగించిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు, జాజిరెడ్డి, నక్క సాయిబాబు, బాలయ్య, జ్యోతి, ధనలక్ష్మి, మహాలక్ష్మి, నాగమల్లేశ్వరి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల ఆర్యవర్త తోనే సాధ్యం

**మంగళగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాజధాని ముఖద్వారం మైన మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పటల్ వెనకాల ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆర్యవర్త డెవలపర్స్ ప్రతిష్టాత్మకంగా భవన నిర్మాణం చేపట్టింది , ఈ సందర్భంగా



మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల శెట్టి కొండలరావు, మార్కెటింగ్ డైరెక్టర్, ఎస్ ,రామ తులసి, డి, గోపి తదితరులు సంస్థ ప్రచార పత్రాన్ని విడుదల చేశారు, అనంతరం తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో ఆర్యవర్త డెవలపర్స్ రూపొందిస్తున్న భవనాలలోని నివాసితులు ఆనందాలతో పాటు పచ్చని ఉద్యానవనాలు ఆస్వాదిస్తూ ఆధునిక జీవనశైలిని పొందవచ్చు అని చెప్పారు, కొత్త తరహా జీవనశైలి తెరపైకి వచ్చిందని ఇక్కడ ప్లాట్ల సంఖ్య కంటే విశాలమైన అంతస్తులు గదులకు ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు, అన్ని శుభకార్యాలకు విశాలమైన ఫంక్షన్ హాల్ యోగ ధ్యాన గదులు డిపార్ట్మెంట్ స్టోర్స్ ఫార్మసీ పార్కింగ్ తోపాటు పిల్లలు బహిరంగంగా ఆడుకునేందుకు స్థలం భద్రతలతో కూడిన ప్రవేశద్వారం విశాలమైన స్విమ్మింగ్ పూల్ ఇండోర్ గేమ్స్ లైబ్రరీ పూర్తిగా అమర్చిన జిమ్ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు, అమరావతి రాజధానికి దగ్గరలో 1319 చదరపు అడుగుల నుండి 23 83 చదరపు అడుగుల వరకు ఏపీ సి ఆర్ డి ఏ ఆమోదించబడిన ప్రాజెక్టు అన్నారు, పల్లెటూరి వాతావరణం తలపించేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మిస్తున్న భవనాలు అతి తక్కువ ధరలో నాణ్యత కలిగిన సొంత ఇల్లు కలను నెరవేర్చుకోవచ్చని వారు స్పష్టం చేశారు.

## శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** స్థానిక అరుండల్‌పేట శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వారి 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం విశేష గణపతి పూజతో ఆలయ ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ సోమవారం శ్రీసిద్ధిబుద్ధి సమేత



గణపతి కళ్యాణంతో ప్రారంభమై ప్రతి రోజు అష్టలక్ష్మీ అమ్మవార్లలో ఒకరికి కళ్యాణం,ప్రత్యేకంగా పౌర్ణమి శ్రీధనలక్ష్మీ కళ్యాణం,వల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం, శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతిరోజూ ఉదయం కళ్యాణాలు,సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని తెలుపుతూ అందరూ ఆహ్వానితులేనని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళ్యాణాల్లో,కుంకుమపూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



## వైభవంగా శ్రీలక్ష్మీనారాయణుల పుష్పయాగం

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త : స్థానిక శ్రీకృష్ణనగర్‌లోని శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి 80వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు 3వ రోజు భక్తుల సందోహంతో,గోవిందనామ స్మరణలతో మారుమ్రోగుతూ ఆనందంగా జరిగాయి.ఉదయం తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలై,శ్రీవారి ఆరాధన, సేవాకాలం, నివేదన,మంగళశాసనం,వేదం విన్నపాలు,శాత్తు మొరాయి,వేదం ఆశీర్వచన,ఆచార్య మంగళశాసనం,శ్రీలక్ష్మీనారాయణ మంత్రం హవనం పూర్ణాహుతి సాంప్రదాయ బద్ధంగా అద్భుతంగా జరిగాయి.వేలాది మంది భక్తులకు అన్న సంతర్పణ జరిగింది.సాయంత్రం 6గంటలకు శ్రీవారి మూలమూర్తులకు కోటి పుష్పయాగం నయనానందకరంగా జరిగింది.ఆలయ వ్యవస్థాపకులు ధనకుదరం వారి ప్రత్యక్ష పర్యవేక్షణతో,అర్చనతో కార్యక్రమాలు అత్యద్భుతంగా ముగిసాయి.

